# అక్షర వేదం

RNI NO : TEL TEL2023/46567

తెలుగు దిన పత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

www.aksharavedam.com



**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా ఇంచార్జిలు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును.



చీఫ్ ఎడిటర్: పందిల్ల రవీందర్ (9030653934)
ఎడిటర్ : పొన్నం ప్రసాద్ గౌడ్ (9666992524)

కరీంనగర్ సంపుటి : 03 సంచిక - 189 పేజీలు - 08 వెల - 02/- ఆదివారం 01 జూన్ 2025


- నారీశక్తి ఏమిటో పాక్‌కు చాటి చెప్పాం
- ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పాం
- భోపాల్ పర్యటనలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మోడీ



## పహల్గాం ఉగ్రదాడికి దీటుగా
# జవాబిచ్చాం

అక్షర వేదం/భోపాల్,మే 31: పహల్గాంలో దాడికి పాల్పడి.. భారత నారీశక్తికి సవాల్ విసిరి.. ఉగ్రవాదులు వారి వినాశ నాన్ని వారే కొనితెచ్చుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఉగ్రవాదులే కాదు.. వారిని పోషించేవారు కూడా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ ప్రపంచానికి చాటి చెప్పిందని

వివరాలు 2లో

## రాష్ట్రంలో గోశాలల
# ఏర్పాటుకు కమిటీ

☛పూర్తిస్థాయి ప్రణాళిక సిద్ధం చేయండి☛కళాశాలలు, దేవాలయ భూముల్లో పరిశీలించండి☛తగిన విధంగా బడ్జెట్ రూప కల్పన☛అధికారులకు సిఎం రేవంత్ ఆదేశం



అక్షర వేదం/హైదరాబాద్,మే 31: రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలని, నిర్ణీత గడువులోగా కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణపై కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అధికారులతో శనివారం సీఎం రేవంత్ సమీక్ష సమావేశం నిర్వహించారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలన్నారు. గడువులోగా కమిటీ–పూర్తిస్థాయి ప్రణాళికతో ఉండాలని సిఎం ఆదేశం ఇచ్చారు. గోసంరక్షణ, నిర్వహణ సులువుగా, వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని, అందుబాటులో ఉన్న స్థలాలు గుర్తించాలని కోరారు. కనీసం 50 ఎకరాలకు తగ్గకుండా గోశాలలు ఉండాలని సిఎం అన్నారు. పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో

వివరాలు 2లో

## దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

- ఏడు మరణాలు నమోదు



అక్షర వేదం/న్యూఢిల్లీ,మే 31: దేశవ్యాప్తంగా మళ్లీ మహమ్మారి కరోనా వైరస్ విజృంభిస్తోంది. గత వారం రోజుల్లోనే కోవిడ్ పాజిటివ్ కేసులు ఐదు రెట్లు పెరిగాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు, ఏడు మరణాలు నమోదు అయ్యాయని తెలిపింది. ప్రధానంగా మూడు

వివరాలు 2లో

## కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

☛వారితో ప్రజలకు ఏం ఉపయోగం
☛కాంగ్రెస్ డైరెక్షన్‌లో నడుస్తున్న కల్వకుంట్ల వ్యవహారం
☛సైన్యం ఆత్మస్థయిర్యం దెబ్బతీస్తున్న సిఎం రేవంత్
☛మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



అక్షర వేదం/కరీంనగర్,మే 31: భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ (అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపా–భారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్–భారాస మాత్రమే కలిసి పనిచేశాయన్నారు. ఈ వ్యవహారంతో ప్రజలకు కూడా ఎలాంటి ఉపయోగం లేదని

వివరాలు 2లో

## దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

☛తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే మా అభిమతం
☛ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మావిధానం
☛ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ కార్యక్రమంలో కెటిఆర్



అక్షర వేదం/హైదరాబాద్,మే31: దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన

వివరాలు 2లో

## రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

☛సకాలంలో ఫైటర్ విమానాలు అందించాలి
☛ఆపరేషన్ సిందూర్‌ను ఎప్పుడూ తప్పుపట్టలేదు
☛రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



అక్షర వేదం/న్యూఢిల్లీ,మే 31: చైనా ,పాకిస్థాన్‌తో ముప్పు నేపథ్యంలో భారత్ భద్రతను పటిష్టం చేయాలని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత ఎయిర్‌ఫోర్స్ విజయాలపై తాము గర్విస్తున్నామని కొనియాడారు. మన సైనికులు అద్భుతమైన ఆపరేషన్ నిర్వహించారని, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారని ప్రశంసించారు. శనివారం ఢిల్లీ వేదికగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు కూలిపోయాయా.. అనే ప్రశ్నకు భారత విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని అన్నారు. ఆపరేషన్‌లో రాఫెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సీడీఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని తెలిపారు. భారత ప్రభుత్వం ఇకనైనా దీన్ని నిరాకరించడం మానుకోవాలని.. ఇదే విషయాన్ని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. కాల్పుల విరమణ గురించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఫైటర్ విమానాలు, ఆయుధాలను అందించడంలో ఆలస్యం అవుతుందని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. బూమ్‌బర్గ్ ఛానెల్‌లో భారత సీడీఎస్ ఈ విషయాన్ని వెల్లడించారని గుర్తుచేశారు. 42 ఫైటర్ విమానాలు మంజూరైతే... మన వద్ద కేవలం 31 యుద్ధ విమానాలు మాత్రమే ఉన్నాయని చెప్పుకొచ్చారు. తేలికపాటి యుద్ధ విమానాలను స్లపై చేయడంలో హెచ్ఏఎల్ ఆలస్యం చేస్తోందని..

వివరాలు 2లో

**ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం**








## ఎస్సీ,ఎస్టీల సంక్షేమానికి
# కట్టుబడి ఉన్నాం

- ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కృషి: భట్టి



అక్షర వేదం/భద్రాచలం,మే31: ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ– సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆయా వర్గాలకు రాజకీయ అధికారం కల్పించేందుకు చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నిర్వహించిన ఆదివాసీ కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. దేశంలోని అన్ని రకాల వనరులను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇవ్వాలనేది కాంగ్రెస్ లక్ష్యమన్నారు. వెనుక బడిన వర్గాలను దృష్టిలో పెట్టు–కునే కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రూపొందిస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం భూగరిష్ఠ పరిమితి చట్టం చేసింది. భూమిలేని ఎస్సీ, ఎస్టీలకు భూములు పంపిణీ చేసింది. 6.70 లక్షల ఎకరాలను కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసింది. పేదలకు పంచిన భూములను వారు దున్నుకోకుండా భారాస అడ్డుకుంది. గిరిజనుల భూమికి సాగునీటి కోసం 'ఇందిరా సౌర గిరిజల వికాసం' పథకాన్ని ప్రారంభించాం. దీనికోసం రూ.12,500 కోట్లు– కేటాయించాం. 2013లో ఎస్సీ, ఎస్టీ సబ్ ఎలాన్‌ను తీసుకొచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని భట్టి విక్రమార్క వివరించారు.

# దేశవ్యాప్తంగా మొత్తం 2,700 కోవిడ్ కేసులు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రాల్లోనే ఎక్కువ కేసులు బయటపడుతున్నాయి. కేరళ, మహారాష్ట్ర, ఢిల్లీలో కరోనా తీవ్రత అధికంగా ఉందని చెప్పింది. కేరళలో 1,147 పాజిటీ-వ్ కేసులు నమోదు కాగా.. మహా రాష్ట్రలో 424, ఢిల్లీలో 294 కేసులు బయటపడ్డాయని ఆరోగ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది.అధికారులు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలని కేంద్రం ఆదేశించింది. మళ్లీ కరోనా విపత్తు వస్తే.. ఎదుర్కొనేందుకు కేంద్రం పూర్తి సిద్ధంగా ఉందని కేంద్ర ఆరోగ్య, ఆయుష్ సహాయ మంత్రి ప్రతాప్రరావు జాదవ్ చెప్పారు.

# రఫేల్ కూలిందా లేదా చెప్పాలి

(మొదటి పేజీ తరువాయి)

అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని అన్నా రు. ఆపరేషన్, ఆర్ అండ్‌డీ విభాగాల్లోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని.. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోరారు. వాయుసేనకు ఫైటర్ జెట్స్, ఆయుధాలు సరైన సమయానికి అందేలా కేంద్రం చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిందో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. రఫేల్ విమానాలు కూలాయని రాహుల్ చెబితే దేశ వ్యతిరేకులు అన్నారు. రఫేల్ విమానాలు కూలాయని సీడీఎస్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. సీడీఎస్ వ్యాఖ్యలపై ఏం చెప్తారు.. ఆయన్ని దేశ వ్యతిరేకి అంటారా? పాకిస్థాన్ ఫైటర్ జెట్స్ ఎన్ని కూలాయో కూడా స్పష్టం చేయాలి. సరిపడా యుద్ధ విమానాలు లేవు .. ఇది దేశానికి మంచిది కాదు. ఆపరేషన్ సిందూర్‌పై కాంగ్రెస్ రాజకీయం చేయడం లేదు. యుద్ధ విషయాలు ప్రపంచానికి బహిరంగంగానే చెప్పాలి. విజయాలతో పాటు లోటుపాట్లను కూడా ప్రజలకు చెప్పాలని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు.

# మిస్ వరల్డ్‌గా ఓపల్ సుచాత

**- అందాల కిరీటం దక్కించుకున్న థాయీ యువతి**




**అక్షర వేదం/హైదరాబాద్,మే31:** 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయ్‌లాండ్‌కు చెందిన ఓపల్ సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ 2025 కిరీటాన్ని కైవసం చేసుకుంది. 107 దేశాలకు చెందిన అందాల భామలతో పోటీ- పడి సుచాత విజేతగా నిలిచింది. మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలిచిన మొదటి థాయ్‌లాండ్ దేశస్తురాలు సుచాత కావటం విశేషం. సుచాత 2003, సెప్టెంబర్ 20వ తేదీన థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో జన్మించింది. కజోన్‌కిట్సకా స్కూల్లో ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. ప్రస్తుతం పొలిటిక్స్, ఇంటర్ నేషనల్ రిలేషన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ చేస్తోంది. 2021 నుంచి అందాల పోటీల్లో పాల్గొంటోంది. గతంలో మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ 2024 విజేతగా నిలిచింది. హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో మిస్ వరల్డ్ 2025 పోటీలు అట్టహాసంగా జరిగాయి. అంతకుముందు ఈ పోటీల్లో టాప్-8 నుంచి మిస్ ఇండియా నందిని గుప్తా ఎలిమినేట్ అయ్యారు. టాప్ 8మందిలో మార్టినిక్, బ్రెజిల్, ఇథియోపియా, నమీబియా, పోలెండ్, ఉక్రెయిన్, ఫిలిప్పీన్స్, థాయిలాండ్ నిలిచాయి. ఖండాల వారీగా టాప్ ఇద్దరి నుంచి ఒక్కరిని షార్ట్ లిస్ట్ చేశారు. నువ్వు మిస్ వరల్డ్ అయితే ఏం చేస్తావు అని అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో మెరుగైన సమాధానం ఇచ్చిన వారికి నిర్వాహకులు అవకాశం ఇస్తున్నారు. కంటెస్టెంట్‌ల సమాధానాలకు జడ్జిలు మార్కులు వేస్తున్నారు.

# కాళేశ్వరంపై 2న పవర్ పాయింట్ ప్రజెంటేషన్

**అక్షర వేదం/హైదరాబాద్,మే31:** కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో జూన్ 2న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మధ్యాహ్నం 2 గంటలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. కాళేశ్వరం కమిషన్ కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశంపై ప్రజలకు వివరణ ఇవ్వాలని నిర్ణయించింది.



# పహల్గాం ఉగ్రదాడికి దీటుగా జవాబిచ్చాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని పేర్కొన్నారు. మహిళల సిందూర్ తుడిచేస్తే ఏం జరుగుతుందో చేసి చూపామని అన్నారు. ఉగ్రదాడికి ప్రతీకారంగా..'ఆపరేషన్ సిందూర్' లో పలువురు మహిళా అధికారిణులు పాల్గొని ఉగ్రవాదుల ఆచూకీ గల్లంతు చేశారని కీర్తించారు. రాణి అహల్యాబాయి హోల్కర్ 300వ జయంతి సందర్భంగా భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ సమయంలో భారత కుమార్తెల బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాలపై పాక్ దాడులు చేసినప్పుడు అసిస్టెంట్ కమాండెంట్ నేహా భండారి నేతృత్వంలోని మహిళా బీఎస్ఎఫ్ (ఇ÷ూఎ) బృందం మూడు రోజుల పాటు- అఖ్నూర్‌లోని తమ ఫార్వర్డ్ పోస్టులపై పోరాడారని కీర్తించారు. మన సంప్రదాయంలో 'సిందూర్'.. 'నారీశక్తి'కి చిహ్నం. పహల్గాంలో, ఉగ్రవాదులు కేవలం మన పౌరుల రక్తం మాత్రమే కళ్ల చూడలేదు. మన సంస్కృతిపై దాడి చేశారు. మన సమాజాన్ని విభజించడానికి ప్రయత్నించారు. ఉగ్రవాదులు భారత నారీశక్తికి విసిరిన సవాలే వారి పాలిట, వారిని పోషిస్తున్న వారి పాలిట శాపంగా మారింది. పాకిస్థాన్ సైన్యం కూడా ఊహించని ప్రాంతాల్లో ఉగ్రవాద శిబిరాలపై మన సాయుధ దళాలు దాడులు చేశాయి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం చేపట్టిన ఈ ఆపరేషన్ భారత చరిత్రలోనే అతిపెద్ద విజయమని ప్రధాని వ్యాఖ్యానించారు.భోపాల్‌లో నిర్వహించిన 'మహిళా స్వశక్తికరణ్ మహా సమ్మేళన్'లో పాల్గొన్న ప్రధాని మోదీ ఇందౌర్ మెట్రో, దాటియా, సత్నా విమానాశ్రయాల సూపర్ ప్రియారిటీ- కారిడార్లను వర్చువల్‌గా ప్రారంభించారు. వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రూ.483 కోట్లతో నిర్మించిన కొత్త అటల్ గ్రామ సేవా సదన్ (పంచాయత్ భవన్)లకు ఇవ్వాల్సిన మొదటివిడత మొత్తాన్ని మోదీ బదిలీ చేశారు. 18వ శతాబ్దానికి చెందిన మాల్వాలోని హోల్కర్ రాజవంశానికి చెందిన రాణి అహల్యాబాయి అసాధారణ పాలన, సామాజిక సంక్షేమంపై నిబద్ధతను కొనియాడారు. రాణి అహల్యాబాయికి అంకితం చేసిన పోస్టల్ స్టాంప్, రూ.300 స్మారక నాణాన్ని ప్రధాని విడుదల చేశారు. మధ్యప్రదేశ్‌లో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. కొన్నింటికి శంకుస్థాపన చేశారు.మధ్యప్రదేశ్‌లో తొలి మెట్రో రైలు సర్వీస్ ఇండోర్ మెట్రోను కూడా ఆయన ప్రారంభించారు. ఇందులో 28 స్టేషన్లు ఉన్నాయి. రూ.7,500 కోట్లతో ఈ ప్రాజెక్టుకు ఖర్చవుతుందని అంచనా. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. 'ఈ ప్రాజెక్టులన్నీ మధ్యప్రదేశ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తాయి. అభివృద్ధిని వేగవంతం చేస్తాయి. కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అన్నారు.

# రాష్ట్రంలో గోశాలల ఏర్పాటుకు కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలు రూపొందించాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు- చేయాలని సూచించారు. ఇందు కోసం అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలన్నారు. కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో గోశాలలు ఏర్పాటు- చేసేందుకు పూర్తిస్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు- చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ఈ సంద్భంగా సీఎం పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్‌ను ప్రభుత్వం ఖరారు చేయనుంది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎం ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. మరోవైపు.. వేములవాడ రాజన్న ఆలయంలో కోడెలు మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. రెండు రోజుల క్రితం దాదాపు ఎనిమిది కోడెలు మృత్యువాత పడగా.. మరో 10 కోడెలు అనారోగ్యంతో బక్కచిక్కిపోయిన ఉన్నట్లు తెలుస్తోంది. రాజన్న భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు స్వామి వారికి కోడెలను అందజేస్తుంటారు. గోశాలలో దాదాపు రెండు వేల వరకు కోడెలు, ఆవులు ఉన్నాయి. కోడెల సంరక్షణ కోసం 11 షెడ్లను ఏర్పాటు- చేశారు. అయితే ఈ షెడ్లలో ఉండాల్సిన వాటికంటే ఎక్కువగా కోడెలు ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా కోడెల సంఖ్యలకు సంబంధించి అధికారులు సరైన సమాధానాలు చెప్పకపోవడం, కోడెలకు ట్యాగ్‌లు లేకపోవడంతో అనేక కోడెలు పక్కదారి పడుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏది ఏమైనా దేవుడికి మొక్కుగా ఇస్తున్న కోడెలు ఇలా అధికారులు నిర్లక్ష్యం కారణంగా మృత్యువాతపడటం పట్ల భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కవిత వ్యవహారం ఫ్యామిలీ డ్రామా

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఈ అంశంపైచర్చించడం కూడా సరికాదన్నారు. కవిత లెటర్ పై చర్చ కాంగ్రెస్ డ్రామా.. బీఅర్ఎస్, బిజెపి పార్టీలో కలవదు.. కవిత అరెస్టుని అపడానికి బిజెపి తో కలవాలని చూసినప్పుడే దగ్గరికి రానివ్వలేదు.. కాంగ్రెస్ డైరెక్షన్ లో జరిగినదే కవిత లేఖ.. బీఅర్ఎస్ అవినీతి పార్టీ.. కుటుంబ పార్టీ మేము దగ్గరికి రానివ్వము.. కాంగ్రెస్, బిఅర్ఎస్ అడ్డుకున్నా బిజేపి ప్రస్థానం అగదు.. అందరికి అధికారం ఇచ్చాం.. బిజేపికి అవకాశం ఇద్దాం, అధికారం ఇద్దామన్న ఆలోచనలో తెలంగాణ సమాజం ఉంది.. కల్వకుంట్ల ఆర్ట్ ప్రోడక్షన్ లో తెలంగాణ చార్ పత్తా సినిమా నడుస్తుంది.. కవిత, కేటిఆర్, సంతోష్ , హరిష్ రావులు చార్ పత్తా అయితే కెసిఅర్ జోకర్ అని ఎద్దేవా చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుందని బండి సంజయ్ అన్నారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు భారత సైనికులని కించపరిచే విధంగా ఉంది.. అర్మీ ఛీఫ్ మీద మీకు విశ్వాసం లేదా అని ప్రశ్నించారు.. పహల్గాం సంఘటన జరిగిన పదిహేను రోజులలోనే ఉగ్రవాదులని చంపాం.. ఉగ్రవాదం అంతమయ్యే వరకు యుద్ధం కొనసాగుతుంది.. అపరేషన్ సింధూర్ కొనసాగుతుంది.. పీవోకే ని కాంగ్రెస్ ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి బండిసంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోళ్ళ కోసం కేంద్రం నిధులు ఇచ్చింది.. అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్రానికి రెండు లక్షల కోట్లు ఇచ్చింది.. వరి, ఇతర పంటలకి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని తెలిపారు.. కాంగ్రెస్ వంద రోజులలో అరు గ్యారంటీ-లని అటకెక్కించింది.. అరు గ్యారంటీలు అడిగినప్పుడల్లా టాపిక్ డైవర్ట్ చేస్తుందని మండిపడ్డారు.. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి.. వరిధాన్యంకి బోనస్ ఇస్తానని సన్నధాన్యంకే బోనస్ ఇస్తుంది.. పద్దెనిమిది నెలల నుంచి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తుందని అన్నారు. ఫోన్ ట్యాపింగ్, విద్యుత్ కొనుగోలు, కాళేశ్వరం, ఫార్ములా కేసు, డ్రగ్స్ ల కేసులు పత్తా లేకుండా పొయాయి.. మూటలు తీసుకెళ్ళి ఢిల్లీకి కప్పం కడుతున్నారని తెలిపారు.. రాజన్న కోడెల మరణాల విషయంపై మాట్లాడుతూ.. కోడెలని రక్షించాల్సిన బాధ్యత రాజన్న దేవస్థానందే.. కోడెలని రక్షించడానికి సరైనా ప్రణాళికలు రూపొందించాలి.. కోడెలు ఉంచే గదుల సంఖ్యలని పెంచాలని సూచించారు..వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరి ంచాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు.

# దిగ్గజ కార్పోరేట్ సంస్థల్లో తెలంగాణ బిడ్డలు సేవలు

(మొదటి పేజీ తరువాయి)



పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉ÷ూర తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీ-ఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ-, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ-లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్‌కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్‌గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్‌తో పాటు- ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్‌గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా ఈ రేసింగ్ ఛాంపియన్‌షిప్ ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటు చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్‌బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్‌లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ- ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు- ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ-, దాని అనుబంధ రంగాలతో పాటు- ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థులతో పాటు- కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ.. కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషితో ఐటీ- ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్‌కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్‌గా ఎదిగిన కేటీ-ఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు. లెడ్జ్ సెంటర్‌ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీ-ఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు.

# జాగృతి సంస్థ.. తెలంగాణ ప్రజల గొంతుక: కవిత



**అక్షర వేదం/హైదరాబాద్,మే31:** తెలంగాణ ప్రజల గొంతుక జాగృతి సంస్థ అని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం బంజారాహిల్స్ తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ జాగృతి ప్రారంభించి 18 ఏళ్ల అయిందని.. మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆచార్య జయశంకర్ స్ఫూర్తితోనే తెలంగాణ జాగృతి సంస్థ పుట్టిందని చెప్పారు. యూఎస్ నుంచి వచ్చాక జయశంకర్ మాకు మార్గదర్శనం చేశారని తెలిపారు. ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నా.. ఏదో కొంత గ్యాప్ ఉందని%ొ% ఆ గ్యాప్‌ను ఫిల్ చేయాలని జయశంకర్ తనకు సూచించారని ఆమె అన్నారు. మేము చేసిన ఉద్యమాల వల్ల చాలా జీవోలు వచ్చాయని కవిత చెప్పారు. కాగా, ఇందిరాపార్క్ వద్ద ఉన్న తెలంగాణ జాగృతి కార్యాలయాన్ని మూసివేసి.. బంజారాహిల్స్‌లోని తన ఇంటి సమీపంలోనే కవిత కొత్త ఆఫీస్ ను ప్రారంభించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం

**● అధికారులతో సమీక్షించిన మంత్రి పొన్నం**



**అక్షర వేదం/హైదరాబాద్,మే31:** ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లపై సర్వే పూర్తైందని తెలిపారు. స్థలాలు లేని వారు, స్థలాలు ఉన్న వారు ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని తెలిపారు. సన్న బియ్యం ప్రతి వ్యక్తికి ఆరు కిలోల ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇక రాజీవ్ యువ వికాసం పథకానికి నగరంలో లక్షా 25 వేల దరఖాస్తులు వచ్చినట్లు- తెలిపారు. రూ. 55 కోట్లతో వాటర్ డీసిల్టింగ్ పనులు చేస్తున్నట్లు వెల్లడించారు. జీహెచ్ఎంసీ తరపున మాన్ సూన్ టీ-మ్‌లు ఎప్పుడూ అందుబాటు-లో ఉంటున్నాయని చెప్పారు. 141 వాటర్ ల్యాగింగ్ పాయింట్లు- ఉన్నాయని.. గత పదేళ్లలో తాగునీటి కనెక్షన్లు 8 లక్షలు పెరిగినట్లు తెలిపారు. గోదావరి, కృష్ణా నీటిని తీసుకొస్తున్నామన్నారు. ఎక్కువ వాటర్ ట్యాంకర్లు బుక్ చేసుకుంటు-న్న వారు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని నోటిసులు జారీ చేసినట్లు- పేర్కొన్నారు. ఇక 300 గజాలపై ఉన్న ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిధుల సమస్య వేధిస్తున్నా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు- మంత్రి తెలిపారు.



కిన్నెరసానిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి మొక్కలు నాటిన ప్రభుత్వవిప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచం దర్ నాయక్, మహబూబాబాద్ యంపి బలరాంనాయక్ తదితరులు..

# లోక్ అదాలత్‌లతోనే సత్వర న్యాయం



**అక్షర వేదం/కోరుట్ల మే 31:** లోక్ అదాలత్ లతోనే సత్వర న్యాయం,సమ న్యాయం జరుగు తుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. శనివా రం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కో ఆర్డినేషన్ సమావేశం లో ఆయన పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జూన్ 14 నా జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉందని, ఇట్టి కార్యక్రమంలో అధిక సంఖ్య లో సివిల్ మరియు క్రిమినల్ కే సుల్ని రాజీ ద్వారా పరిష్కారించు కోవడానికి పోలిసులు మరియు న్యాయవాదులు సహకరించాలని కోరారు. జూని యర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్, బార్ అసోసియేషన్ అ ధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, ఉ పాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, అ డిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్ల పల్లి ఆనంద్ గౌడ,లోక్ అదాలత్ మెంబర్ జేడి సుధాకర్, న్యాయవా దులు కోటగిరి వెంకటస్వామి,నల్ల రాజేందర్, పడిగేలా శ్రీనివాస్, గురిజెలా గోపి, మెట్ పల్లి, కోరుట్ల సీఐ లు,ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, మె ట్ పల్లి, కోరుట్ల, మేడిపల్లి ఎస్సైలు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రికెట్ పోటీలలో ఫైనల్‌కు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయన్న యువసేన టీం



**అక్షర వేదం/కోరుట్ల మే 31:** రాయికల్ లో జరుగుతున్న జగిత్యాల జిల్లా స్థాయి క్రికెట్ పోటీల లో భాగంగా శనివారం లక్ష్మీపూర్ తో జరిగిన సెమీ ఫైనల్ మ్యాచ్ లో విజయం సాధించి ఫైనల్ కు చేరు కున్న కల్వకుంట్ల సంజయన్న యు వసేన టీం. ఫైనల్ చేరుకున్న కల్వ కుంట్ల సంజయన్న టీం సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలి పిన కల్వకుంట్ల సంజయన్న యు వసేన టీం ప్రాంఛైజీ ఓనర్ రేగుంట బీ ఆర్ ఎస్ గ్రామ శాఖమరియు రేగుంట గ్రామస్తులు

# పండల హరినాథ్ గౌడ్‌కు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు-25



**హైదరాబాద్, మే 31 (అక్షర వేదం) :** వైద్య రంగంలో 35 ఏళ్లుగా సీనియర్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ గా ఎనలేని కృషి చేసిన పి.హరినాథ్ గౌడ్ పదవి విరమణ సందర్భంగా లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు-2025ను ఎస్ఎస్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ ముఖ్య కో-ఆర్డినేటర్ జీ.వేణుగోపాల్ టీపీసీసీ ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు కాశమాని షాంరావ్ ముదిరాజ్ తో కలసి ఘనంగా సన్మానించి అందజేశారు. అమెరికా పర్యటనలో ఉన్న టీసీసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి, టిఎన్జీవోస్ ఉపాధ్యక్షులు మాచర్ల రవీందర్, కొత్త మనోహర్ ముదిరాజ్, మానిక్ రావ్, కిష్టయ్య, సరూర్ నగర్ దవాఖాన వైద్య సిబ్బంది సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# నాలిలో నీరు రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి

● నిమ్మకు నిరుఎత్తని అధికారులు



**అక్షర వేదం/బెల్లంపల్లి మే 31:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రాంనగర్ లో నాలిలో నీరు రోడ్డు మీద ప్రవహిస్తున్నాయి. మున్సిపల్ అధికారులు మరియు ప్రభుత్వం స్థానిక ఎంఎల్ఏ గారికి నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారు. రోగాలతో ప్రజలు అల్లాడుతుంటే ప్రభుత్వ ఉద్యోగులు చల్లగా కుర్చీని కాలం గడుపుతున్నారు. కనీసం మున్సిపల్ కమిషనర్ గారు కూడా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిద్రపోతుందా! అంటూ స్థానిక బస్తీ వాసులు అంటున్నారు. ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ కూడా పునరావృతం కాలేదు కేవలం ఇప్పుడే ఇలా అవుతుంది. ఎంఎల్ఏ గారు మాత్రం ఏదో చుట్టం చూపుల వచ్చి పోతున్నారు. కనీసం ఎన్ని బస్తీలు ఉన్నాయి అని తెలువని పరిస్థితి నెలకొందని స్థానికి ప్రజలు రోడ్డు మీద పోతున్న ప్రజలు తిట్టుకుంటూ పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిద్ర ను వీడి ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నాం.బెల్లంపల్లి నియోజకవర్గం రామ్ నగర్ బస్తీ వాసులు.

# నేషనల్ రోవింగ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన చిప్ప దాత్రి..!





**అక్షరవేదం/గోదావరిఖని: మే 31:** హైదరాబాద్ హుస్సేన్ సాగర్ వేదికగా ఈ నెల 27 నుండి 31 వరకు జరుగుతున్న 26వ సబ్ జూనియర్ నేషనల్ రోవింగ్ చాంపియన్ షిప్ పోటిల్లో గోదావరిఖని మాతంగి కాలనికి చెందిన చిప్ప దాత్రి అండర్ 13 విభాగం లో పోటీ పడి విజయం సాధించి గోల్డ్ మెడల్ దక్కించుకుంది. ఈ పోటీ ల్లో 23 రాష్ట్రాలనుండి 350మంది పాల్గోనగా తెలంగాణ నుండి 24 మంది పాల్గొన్నారు. హైదరాబాద్ డి ఏ వి పబ్లిక్ స్కూల్ లో 7వ, తరగతి చదువుతున్న ధాత్రి ని పలువురు అభినందనలు తెలుపుతున్నారు. తల్లి తండ్రులు చిప్ప నిరంజన్ శివ ప్రసాద్, తల్లి చిప్ప సుభాషిణి సంతోషం వ్యక్తం చేసారు.

# పేదింటి పెళ్లికి పెద్దన్నల ఆర్థిక సాయం: కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట మే 31(అక్షరవేదం):-** మండలంలోని కొన్నే గ్రామానికి చెందిన కురాము శంకరమ్మ రాములు కూతురు కల్పన సాగర్ వివాహానికి కొన్నే గ్రామస్తులు సామాజిక సేవకుడు కోడూరు శివకుమార్ గౌడ్ హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుకగా ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా కోడూరు శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ కొన్నే గ్రామంలో పేదలను తన వంతుగా ముందుంటానని అన్నారు. ఆర్థిక సాయం అందించినందుకు గాను శివకుమార్ గౌడు కు గ్రామస్తులందరూ కృతజ్ఞతలు తెలిపారు. వివాహానికి హాజరైన వారిలో పసుల శ్రీనివాస్,పిట్టల ఇస్తారి, కురాము కనకయ్య, కురాము భాస్కర్, పాతకోటి సత్యయ్య, ఖురాము రాములు, పసుల పరశురాములు,కురామ్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఏఎస్సై సైఫుద్దీన్ సోఫీకి ఘన సన్మానం

● జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ చేతుల మీదుగా సత్కారం



**అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి మే 31:** పోలీసు విభాగంలో 37 సంవత్సరాలపాటు అంకితభావంతో విధులు నిర్వహించిన కోదండపూర్‌కు చెందిన ఏఎస్సై సైఫుద్దీన్ సోఫీ ఈరోజు పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్ పోలీస్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఎస్పీ పదవీవిరమణ కేవలం ఉద్యోగానికి మాత్రమే, కానీ వ్యక్తిత్వానికి కాదు. పోలీస్ శాఖకు చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివి. వీరి విధాన నిబద్ధత, అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమైనవి” అని అన్నారు. విధుల నిర్వహణలో కుటుంబానికి దూరంగా ఉన్నప్పటికీ, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేసిన సైఫుద్దీన్ సోఫీని అభినందించారు. “పదవీవిరమణ అనంతరం శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆయురారోగ్యాలతో గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను” అని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ సతీష్ కుమార్, ఆలంపూర్ సీఐ రవి బాబు, మరియు పదవీవిరమణ పొందిన అధికారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో నూతన ఎమ్మార్వోకు ఘన సన్మానం



**అక్షర వేదం/కోరుట్ల మే 31:** కొరుట్ల పట్టణానికి నూతన ఎమ్మా ర్వోగా బాధ్యతలు స్వీకరించిన కృ ష్ణ చైతన్య కి స్థానిక రాజకీయ నా యకులు,ప్రజా సంఘాల ప్రతినిధు లు ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లా డుతూ,ప్రజల సమస్యలను సమ గ్రంగా అర్థం చేసుకొని,వాటి పరి ష్కారానికి న్యాయమైన నిర్ణయా లు తీసుకోవడమే నా ప్రథమ కర్త వ్యం వృద్ధులు, సామాన్యులు, మ రియు బలహీన వర్గాలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందుబాటు లోకి తీసుకురావడానికి కృషి చేస్తా నుఅని చెప్పారు.సన్మాన కార్యక్ర మంలో యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రె సిడెంట్ సమాజ్‌వాదీ పార్టీ తెలం గాణ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్,జమాతే ఇస్లామీ హిం ద్ కోరుట్ల అధ్యక్షులు ఇలియాస్ అహ్మద్ ఖాన్,ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భా స్కర్,రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎలిశెట్టి గంగారెడ్డి, టౌన్ అధ్య క్షులు శనగారపు రాజేష్, అబ్దుల్ బారి,అబ్దుల్ ఖయ్యూం,అదానాన్ షకీల్ ఇతర సంఘాల ప్రతినిధులు పాల్గొని నూతన ఎమ్మార్వోకు శు భాకాంక్షలు తెలిపారు.

# సూపర్ పోలీస్..!

● తప్పిపోయిన పాపను కుటుంబ సభ్యులకు

అప్పగించిన 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు





**అక్షరవేదం/గోదావరిఖని: మే31:** గోదావరిఖని గాంధీ చౌరస్తాలో తప్పిపోయిన 5 సంవత్సరాల ఓ పాపను గోదావరిఖని 1టౌన్ బ్లూ క్లోట్స్ పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో తప్పిపోయిన పాప సమాచారాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కొంతమంది బ్లూ క్లోట్స్ సిబ్బంది కి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది పాప తల్లితండ్రుల వివరాలు గుర్తించడం కోసం ఫోటో ను సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో అప్లోడ్ చేయగా పాప బ్లూ క్లోట్స్ పోలీస్ సిబ్బంది వద్ద ఉన్నదనే సమాచారంతో పాప తల్లితండ్రులు పోలీస్ సిబ్బంది ని సంప్రదించగా పాపని తల్లితండ్రులకు అప్పగించారు. పాప, తల్లితండ్రులు లక్ష్మి నగర్ లో షాపింగ్ చేసేందుకు వచ్చారు. వారి వద్ద నుండి ఆడుకుంటూ పాప లక్ష్మి నగర్ నుండి గాంధీ చౌక్ వైపు దారి మరిచిపోయి రావడం జరిగింది. తప్పిపోయిన ఆ చిన్నారిని తల్లితండ్రులకు అప్పగించిన బ్లూ క్లోట్స్ సిబ్బంది తిరుపతి, నవీన్ లను 1టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. తమ పాప ను అప్పగించిన 1టౌన్ పోలీసులకు పాప తల్లితండ్రులు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించిన ఎంపీఓ



**అక్షర వేదం/జైపూర్ మే 31:** మంచిర్యాల జిల్లా జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపు రావు మొబైల్ యాప్ ఇన్స్పెక్షన్ లో భాగంగా ఇందారం గ్రామ పంచాయతీనీ సందర్శించడం జరిగింది. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని, గ్రామంలో ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని పంచాయితీ కార్యదర్శికి సూచించడం జరిగింది. సెగ్రిగేషన్ షెడ్ నందు కంపోస్టు ఎరువు తయారు చేయాలని మరియు ఈ వర్షా కాలంలో అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, బై టెక్స్ స్ప్రే చేయించాలని సూచించారు. నర్సరీని పరిశీలించి మొక్కలు 100% పెరిగేలా చర్యలు తీసుకోవాలని, పల్లె ప్రకృతి వనం, బృహత్ పల్లె ప్రకృతి వనం మొక్కలకు నీరు అందించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. గ్రామ పంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని తెలియ చేసినారు. వాటర్ అండ్ శానిటేషన్ కు సంభందించిన 7 రిజిష్టర్లను పరిశీలించారు. ఇట్టి పర్యటనలో గౌరవ ఎంపీవో గారి వెంట పంచాయితీ కార్యదర్శి శ్రీ ఏ.సుమన్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.



# కరెంట్ పోయిన వెంటనే దొంగలు అలర్ట్... చైన్ లాక్కునే ప్రయత్నం



అక్షర వేదం/గద్వాల, మే 30: శుక్రవారం రాత్రి సరిగ్గా 10 గంటల సమయంలో గద్వాల బస్టాండ్ వద్ద కలవరపాటు ఘటన చోటుచేసుకుంది. కరెంట్ పోయిన మరుక్షణమే, భీంపురం గ్రామానికి చెందిన నలుగురు మహిళలు బస్టాండ్ లోపల నుంచి బయటకు వస్తుండగా, ఒక్కసారిగా ఓ దొంగ మహిళ మెడలో ఉన్న గోల్డ్ చైన్‌ను లాక్కునే ప్రయత్నం చేశాడు.అయితే మహిళ గట్టిగా కేకలు వేయడంతో దొంగ భయభ్రాంతులకు గురై పరారయ్యాడు. అప్పుడు అటుగా వెళ్తున్న ఇద్దరు యువకులు బైక్‌పై దొంగను వెంబడించినప్పటికీ, అతడు బస్టాండ్ లోపలికి వెళ్లి తప్పించుకున్నాడు.ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం, దొంగ వయస్సు సుమారు 30–35 సంవత్సరాల మధ్య ఉండి, తెల్ల చొక్కా ధరించి ఉన్నాడని బాధిత మహిళలు తెలిపారు.మహిళలు వాపోయారు – కరెంట్ పోయిన సమయంలోనే ఇలాంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని, దొంగలు ఈ అవకాశాలను వాడుకుంటున్నారని. బస్టాండ్ పరిసరాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, పోలీసు విభాగం మరింత జాగ్రత్త తీసుకోవాలి అన్నదే ప్రజల డిమాండ్

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జాతిపిత అనే జీవో జారీ చేయాలి..

- ట్యాంక్ బండ్ పైన కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలి....
- తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశా చారి.....



అక్షర వేదం,హైదరాబాద్: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన తొలి దశ ఉద్యమకారుడు మలిదశ ఉద్యమ దిక్సూచి అయినా ప్రొఫెసర్ జయశంకర్ అసలైన తెలంగాణ జాతిపిత అనే విధంగా ప్రభుత్వం జీవో జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశా చారి విజ్ఞప్తి చేశారు. తొలి దశ మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ కీలకపాత్ర పోషించిన విషయం అందరికీ తెలుసు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ తమ ఉనికి కోసం కొందరి పేర్లు సూచిస్తున్నారని, దీనితో ప్రొఫెసర్ జయశంకర్ అభాసుపాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అంబర్పేట్ శ్రీ రామ టాకీస్ వద్ద జరిగిన ఉద్యమకారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ అని డిక్లేర్ చేశారని అయినా కొంతమంది పద్మశాలిలు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ని జాతిపిత గా నామకరణం చేయాలని కోరుతున్నారని తెలిపారు. తెలంగాణ కోసం ఆజన్మ బ్రహ్మచారిగా తన 70 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన మహానీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. జయశంకర్ సారే నిజమైన తెలంగాణ జాతిపిత అని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయాలని కోరారు. అలాగే సచివాలయం, ట్యాంక్ బండ్ పైన ప్రొఫెసర్ జయశంకర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, కాసోజు శ్రీకాంతాచారి పేరు న స్కిల్ యూనివర్సిటీకి నామకరణం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం బట్టబయలు..!

- నెంబర్ రాళ్లపై గ్రామాల పేర్లు లేక ప్రయాణికులకు తిప్పలు..!



అక్షర వేదం/గద్వాల్ ప్రతినిధి మే 31:ఐజ –గద్వాల ప్రధాన రహదారి వెంబడి ఏర్పాటు చేసిన కిలోమీటర్ రాళ్లపై గ్రామాల పేర్లు లేకపోవడం వల్ల వాహనచోదకులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. "ఈ గ్రామం ఎన్ని కిలోమీటర్లు ఉండొచ్చో తెలియక తికమకపడుతున్నారు" అని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వాస్తవానికి, రహదారి పక్కన ఉన్న నెంబర్ రాళ్లు మార్గదర్శకంగా ఉండాలి. కానీ, కొన్ని సంవత్సరాలుగా వాటిపై కొత్తగా రాయడం జరగకపోవడంతో, ప్రస్తుతం రాళ్లు పాతబడి అక్షరాలు కనిపించకుండా పోయాయి. కొన్ని చోట్ల రాళ్లే కనిపించకపోవడం గమనార్హం.ఇటు ప్రమాద సూచిక బోర్డులు కూడా అనేక చోట్ల కనిపించకపోవడం వల్ల మూలమలుపులు, ప్రమాదకర ప్రాంతాల వద్ద రహదారి ప్రమాదాలు పెరిగే పరిస్థితి నెలకొంది. ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే ఈ విధ్వంసకర పరిస్థితుల పట్ల అధికారులు మౌనమే వీరిచేస్తున్నారు.ప్రతిరోజూ అధికార యంత్రాంగం ఇదే రహదారిపై తిరుగుతూ ఉన్నా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. "ఆర్ అండ్ బి శాఖ ఉన్నట్టా... లేనట్టా..." అంటూ స్థానికులు కేవలం విచారం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, ఐజ – గద్వాల రహదారి వెంబడి ఉన్న నెంబర్ రాళ్లపై స్పష్టమైన అక్షరాల్లో గ్రామాల పేర్లు, దూరాన్ని తెలుపుతూ రాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అలాగే, ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి, పాత బోర్డులు పునరుద్ధరించాలి అని ప్రజలు కోరుతున్నారు.

# సింగరేణి జీవిటిసిలో లైసెన్స్ సర్వేయర్ల పరిశీలన




అక్షర వేదం/భూపాలపల్లి, మే 31: సింగరేణి జీవిటిసిలో లైసెన్స్ సర్వేయర్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమాన్ని శనివారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. శిక్షణలో పాల్గొంటున్న అభ్యర్థులకు ట్రైనింగ్ కిట్లను అందచేసి శిక్షణా కార్యక్రమంలో నైపుణ్యాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. అభ్యర్థుల భవిష్యత్తు అభివృద్ధికి, వారి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికీ లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ ఎంతో ఉపయోగపడతుందని తెలిపారు. మన జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణ కోసం మొత్తం 162 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, మొదటి విడతలో 87 మంది అభ్యర్థుల జాబితాను కమిషనర్ కార్యాలయం నుండి ఎంపిక చేశారని తెలిపారు. ఎంపిక చేసిన అభ్యర్థులకు ఈ నెల 26వ తేదీ నుంచి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే రోజున అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్, శిక్షణా తరగతులు నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. కమిషనర్ కార్యాలయం ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం థియరీ తరగతులు సజావుగా సాగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం నుండి క్షేత్ర స్థాయిలో సర్వే శిక్షణ ప్రారంభం కానుందని తెలిపారు. మొత్తం శిక్షణా కాలం 50 పని దినాలు ఉంటుందని స్పష్టం చేశారు. జులై 28, 29 తేదీలలో ఫీల్డ్ మరియు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించబడతాయన్నారురెండవ దశ శిక్షణ తరగతులు ఆగస్టు మాసం నుండి ప్రారంభం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్స్ రికార్డ్స్ ఏడీ కుసుమ కుమారి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేకి స్వాగతం పలికిన యువ నాయకుడు కోరుకంటి హరి కిషన్

అక్షర వేదం/కమాన్ పూర్ మే 31: జూలపల్లి మండలం బాలరాజుపల్లి గ్రామంలో శనివారం రోజున పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు లబ్ధి చేకూర్చే ఆలోచనతో సొంతంటి కలను నెరవేర్చే ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజచేసి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వారికి స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బాలరాజు పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు కోరుకంటి కిషన్ పటేల్, మాజీ సర్పంచ్ దారబోయిన నర్సింగ్ యాదవ్,మాజీ జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,మాజీ ఉపసర్పంచ్ అద్వల తిరుపతి,కోరుకంటి మల్లయ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..

# 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక

- బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అవగాహన సదస్సు కమిషనర్ ఏ శైలజ






అక్షర వేదం/మేడ్చల్ మల్కాజిగిరి, మేడిపల్లి, బోడుప్పల్, మే31: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కమీషనర్ , డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ సంయుక్తముగా తేది :2 జూన్ నుండి 10 సెప్టెంబర్ 2025 వరకు 100 రోజుల కార్యక్రమము కొరకు ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతున్నది. అని కమిషనర్ ఏ శైలజ తెలిపారు. ఇట్టి ప్రణాళిక పై అవగాహన మరియు ఉద్దేశం నిమిత్తం మునిసిపల్ కమీషనర్ ఎ. శైలజా అవగాహన సదస్సు ఆర్ కన్వెన్షన్ హాల్ యందు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు చెత్త నిర్వహణ, త్రాగు నీరు సమస్య, ఆస్తి పన్ను సమస్యలు,డ్రైనేజ్ సమస్యలు,వన మహెూత్సవము, వీధి దీపాలు,దోమల నివారణ మరియు తదితర సమస్యలపై అన్ని డిపార్ట్మెంట్ మరియు విభాగముల సమన్వయముతో 100 రోజుల ప్రణాళిక లో చేపట్టడం జరుగుతుంది అని దీనికి గాను సమస్యల పై అంశాల వారిగా కాలనీ వారిగా నివేదించినచో సత్వరమే పరిష్కరిస్తామని తెలియచేసారు. ఇట్టి విషయములో అందరు సహకరించి 100 రోజుల ప్రణాళిక ను విజయవంతం చేయాలనీ కోరారు. ఇట్టి కార్యక్రమములో కమీషనర్ శైలజా, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యామసుందర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవులు, అసిస్టెంట్ ఇంజనీర్ రాకేష్, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్ రెడ్డి, సంగీత, సానిటరీ ఇన్స్పెక్టర్ నారాయణ రెడ్డి, వార్డ్ ఆఫీసర్స్, వార్డ్ సూపర్వైజర్స్ కాలనీ అధ్యక్షులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ మారణకాండ నిలిపేయాలి..

- చిందిన రక్తం నుండి పుట్టింది ఎర్ర జెండా
- ఎర్ర జెండాను అంతం చేయడం ఎవరి తరం కాదు..సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం




అక్షరవేదం/గోదావరిఖని: మే31: ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మారణ హెూమాన్ని వెంటనే నిలిపివేయాలని సిపిఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద ప్రజల ఆకలి పోరాటం నుండి ప్రజలు చిందించిన రక్తం నుండి పుట్టింది ఎర్రజెండా అని ఎర్రజెండను అంతం చేయడం ఎవరి తరం కాదని ఆయన అన్నారు. శనివారం గోదావరిఖని భాస్కరరావు భవన్లో జరిగిన సిపిఐ లెనిన్ నగర్ శాఖ 28వ డివిజన్ మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో లెనిన్ నగర్ ను ఏర్పాటు చేసి డివిజన్లో నెలకొన్న అనేక సమస్యలపై పోరాటం చేసిన చరిత్ర ఈ ప్రాంతంలో సిపిఐ కి ఉందని ఆయన అన్నారు గత ఎన్నికల్లో 28వ డివిజన్ నుండి పోటీ సీపీఐ పోటీ చేసి స్వల్ప ఓట్ల తో ఓడిపోయే ఓడిపోవడం జరిగిందని ఈసారి 28వ డివిజన్లో అందరూ సమిష్టిగా పనిచేసే సిపిఐ ని గెలిపించుకోవాలని ఆయన కోరారు రామగుండం నగర పరిధిలో ప్రజా సమస్యలపై పోరాడడంలో పార్టీ ఇచ్చిన పిలుపుల్లో లెనిన్ నగర్ శాఖ నాయకులు ముందు ఉంటారని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా ప్రజా పోరాటాలు నిర్వహిస్తూ పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. అలాగే సిపిఐ నగర కార్యదర్శి కె. కనకరాజ్ మాట్లాడుతూ, గతంలో మంచినీటి పెద్దడిని వివరించాలని అదేవిధంగా డ్రైనేజీ రోడ్లు నిర్మించాలని తరపున పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరించుకోవడం జరిగిందని తెలిపారు స్వల్ప ఓట్ల తో ఓడిపోయిన ఇక్కడ ప్రజల్లో అభిమానం అలాగే ఉందని రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సిపిఐని ఈ డివిజన్ నుండి గెలిపించాలని అందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో గత 50 సంవత్సరాలుగా పనిచేస్తూ పార్టీ నాయకులకు అనేక సూచనలు సలహాలు ఇస్తూ వాటిని ప్రాంతంలో ముందుకు నడిపిస్తున్న ఆసాల మధునయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ మహాసభలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి తాళ్ళ పెల్లి మల్లయ్య, కార్యవర్గ సభ్యులు శనిగరపు చంద్రశేఖర్, మర్కా పూరి సూర్య,రేణిగుంట్ల ప్రీతం, సిరిసిల్ల మల్లేష్, టి రమేష్ కుమార్, అసాల రమ,వై లెనిన్,చిలుముల రాజయ్య ,అసాల నవీన్, శనిగరపు తిరుమల తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిపిఐ 28వ డివిజన్ నూతన కమిటీ కార్యదర్శిగా సిరిసిల్ల మల్లేష్ సహాయ కార్యదర్శి గా తాళ్లపల్లి సురేందర్, కోశాధికారిగా బూడిద మల్లేష్ తో పాటు 21మంది కౌన్సిల్ సభ్యులను 9మంది కార్యవర్గ సభ్యులను నూతనంగా ఎన్నుకున్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్



అక్షర వేదం/మేడ్చల్ మల్కాజ్గిరి, ఉప్పల్, మే 31: కుషాయిగూడ పద్మాశాలి సంఘం లోని జె.రమేష్ యాదవ్ కుమారుడు. కుమార్తె నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన బీసీ ఉద్యమ నాయకుడు బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ వారితోపాటు శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు జె.మల్లేష్ యాదవ్ ఉపాధ్యక్షులు జె.రమేష్ యాదవ్,.మహేష్ యాదవ్ జె. రాజు యాదవ్. జాయింట్ సెక్రటర్లు.వై నరసింహ యాదవ్, మల్లేష్ యాదవ్. డి మహేష్ యాదవ్.మహిళా యాదవ సంఘం నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడా నిర్మాణ చర్యలకు అదుపులేవ్



**అక్షర వేదం/కాటారం, మే 31:** డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరీ శ్రీకాంత్ ఆరోపణ రేగులగూడం గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 183,145,176 లలో అనుమతి లేకుం డా అక్రమ నిర్మాణాలను చేపడుతున్నారని పలుమార్లు పత్రికా ప్రకటనలో ప్రజా సంఘాలు వినతి పత్రాలు ఇచ్చిన అధికారు లలో ఏమాత్రం చలనం లేదు వాళ్ళు నిర్మాణాలు చేపడుతున్న అధికారులు మాత్రం నోటీసుల పేరుతో కాలం దాటేస్తున్నారే తప్ప ఫలితం లేదు దానికి బేస్మెంట్ నుంచి పూర్తిస్థాయి ఇల్లు కావడానికి వచ్చిన రేగుల గూడెం పరిధిలో జరిగే నిర్మాణాలు ఆగడాలకు హద్దులేవ్ ఇది అధికారుల అండదండలతోనే జరుగుతున్నాయని స్పష్టంగా అర్థం అవుతుందని ఫోన్ చేసినప్పుడు వినతి పత్రాలు ఇచ్చినప్పుడు మాత్రమే అధికారులు స్పందించినట్టుగా చేస్తున్నారు. తప్ప ఒక్క కట్టడానికి కూడా ఆపడం చేయలేదని నోటీసులు జారీ చేస్తూ లోపాయికార సహకారాన్ని అందిస్తున్నారేమో అన్న సందేహాలు కలుగుతున్నా యని అక్రమదారుల విషయంలో అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని చట్టం ప్రకారం ప్రభుత్వ అసైన్డ్ భూములలో నిర్మాణాలు చేపట్టడం వల్ల భవిష్యత్తు ప్రభుత్వ కార్యకలాపాలకు ఇబ్బంది అవుతుందని అదేవిధంగా ఆ భూములు ఎస్సీ ఎస్టీ బీసీలకు ఉపయోగపడే విధంగా చూడాలి కానీ ఇక్కడ కనిపించడం, లేదని దీనికి ప్రధాన నిర్లక్ష్యం నిర్దిష్టం గా అధికారులదే కనబడుతుందని ఇప్ప టికైనా సంబంధిత శాఖల అధికారులు నోటీసులకు పరిమితం కాకుండా తక్షణమే స్పందించి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలపై కొరడా విధించాలని అవసరమైతే కూల్చివేయాలని లేని పక్షంలో ప్రభుత్వ వ్యవస్థలు అంటే భయం లేకుండా పోతుందని ఆ ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆ గ్రామాల్లో ఉండే నిరుపేద కుటుంబాలకు లేదంటే ప్రభుత్వ కార్యకలాపాలకు ఉపయోగించే విధంగా అధికారులు చూడాలని లేని పక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ అవసరమైతే అధికారుల నిర్లక్ష్యం మీద మానవ హక్కుల కమిషన్కు వెళ్తామని ఆయన హెచ్చరించారు.

# ఆర్జీ 1 ఉత్తమ ఉద్యోగులు



**అక్షరవేదం/గోదావరిఖని: మే 31:** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సిం గరేణి రామగుండం 1 ఏరియా ఉత్తమ ఉద్యోగులుగా బొడ్డు సత్యనారాయణ, హెడ్ ఓవర్ మెన్‌జీడీకే 2, 2ఏ, కొత్వల లక్ష్మయ్య కన్వేర్ ఆపరేటర్ జీడీకే 1 సిఎస్పి లను శనివారం యాజమాన్యం ప్రకటించింది. ఆర్జీ వన్ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకల్లో ఏరియా జిఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా సన్మాన అందుకోనున్నారు.



# రైతులకు అండగా ఉంటాం: పెద్దపల్లి ఎమ్మెల్యే

**అక్షర వేదం/పెద్దపల్లి:** శనివారం జూలపల్లి మండలం పెద్దాపూర్,బాలరాజు పల్లి,కుమ్మరి కుంట,కీచులాటపల్లి, కాచాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్లు,డ్రైనేజిలు, పాఠశాల ప్రహరీ గోడ, వివిధ కుల సంఘాల భవనాల నిర్మాణల కోసం 1 కోటి 35,00,000/- లక్షల రూపాయలనిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేసి అనంతరం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. అనంతరం కుమ్మరికుంట సింగిల్ విండో వద్ద కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులుతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు.. మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పేదలను పట్టించుకోకుండా ఇండ్లు మంజూరు చేయలేదని చెప్పారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు దశలవారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్లను



మంజూరు చేస్తున్నట్టు చెప్పారు.అర్హులైన అందరికీ ఇండ్లను మంజూరు చేస్తామని, మలిదశలోనూ అర్హులైన వారిని గుర్తించి ఇండ్లు ఇప్పిస్తామన్నారు.గతంలో తడిసిన వడ్లను సెంటర్లలో కొనుగోలు చేయించిన సందర్భం లేదని, తాను తడిసిన వడ్లను సైతం కొనుగోలు చేయించి మిల్లులకు తరలిస్తున్నట్లు చెప్పారు.ఎలాంటి కటింగులు లేకుండా వడ్లు కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు.అప్పటి పాలకులకు,తమకు ఉన్న తేడాను గమనించాలని ఆయన కోరారు.ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్వో,ఎంపీడీఓ,వ్యవసాయ అధికారులు,హౌసింగ్ ఎంపీవో, ప్రభుత్వ అధికారులు,మార్కెట్ చైర్మన్ గండు సంజీవ్,సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు లోక జలపతి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,దరబోనా నర్సింగ్ యాదవ్, బొద్దుల లక్ష్మణ్, కొమ్మ పోచాలు,గొట్టేముకెక్కల రవీందర్ రెడ్డి,జక్కని శెంకర్,శ్రీకొండ కొమురయ్య, ఈర్ల స్వామి,ఆర్గంటి రవీందర్ రావు,బండి స్వామి,పొన్నం రమేష్,గాగిరెడ్డి దేవందర్ రెడ్డి, శ్రీకాంత్, హరికృష్ణ,హరీష్ యాదవ్, మల్లయ్య, సంపత్, స్వామి,తిరుపతి,నరేష్,మార్కెట్ డైరెక్టర్లు,మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీసీ సబ్ ప్లాన్‌ను అమలు చేసి ప్రైవేట్ రంగంలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

- **42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి**
- **రాజీవ్ యువ వికాసంలో బీసీలకు 56 శాతం కల్పించాలి**
- **బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్**

**హైదరాబాద్, మే 31 (అక్షర వేదం) :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ సబ్ ప్లాన్ ను ఏర్పాటు చేయాలని, బీసీలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలల్లో, విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలల్లో



42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన సమితి జేఏసీ, బీసీ కుల సంఘాల నాయకులు రిలే నిరహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 42 శాతం బీసీ రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. చదువుకున్న బీసీ విద్యార్థులకు ఆర్టికల్ 15 సబ్ క్లాస్ 5 ఆధారంగా ప్రైవేట్ రంగంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో బీసీ భవన్ ఏర్పాటు చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకంలో బీసీలకు 56 అవకాశం కల్పించాలన్నారు. బీసీ విద్యార్థులు విదేశాల్లో చదువుకునే ఓవర్సీస్ స్కాలర్ షిప్ ను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పచ్చిపాల సుబ్బయ్య, బీసీ జన చైతన్య వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు చింతకుంట శ్రీనివాస్ యాదవ్, బీసీ నాయకులు నారామోణి నరేష్ యాదవ్, గంగనమోనీ కిరణ్, దాసర్ల వెంకటస్వామి, సత్య శీలసాగర్, సంజీవ్ గౌడ్, శ్రీనివాస సాగర్, ఈర్ల చంద్రమౌళి, రాజేందర్ గౌడ్, అరవింద్ చారి, భాస్కర్, బీసీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనపత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని అరికట్టాలి

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి డిమాండ్

**అక్షర వేదం/గద్వాల ప్రతినిధి , మే 31:** జిల్లాలో విత్తన పత్తి రైతులపై జరుగుతున్న దోపిడీని తక్షణమే అరికట్టాలని డిమాండ్ చేస్తూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు మోకాళ్లపై పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ఈ కార్యక్రమానికి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ నాయకత్వం వహించారు.రైతులు ఫెయిల్ అయిన విత్తనాలను రీ శాంపిల్ పెట్టాలని, ప్యాకెట్ పై రేట్లు పెంచకుండా రైతులకు న్యాయం చేయాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొంతకాలం కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.రంజిత్ కుమార్ మాట్లాడుతూ,విత్తన కంపెనీలు, ఆర్గనైజర్లు రైతులను మోసం చేస్తున్నాయి. విత్తన ప్యాకెట్లపై అధిక ధరలు వసూలు చేయడంతో పాటు, ఫెయిల్ అయిన విత్తనాల బాధ్యతను



రైతులపైనే మోపుతున్నారు. మధ్యవర్తులుగా ఉన్న ఆర్గనైజర్లు రైతులకు ఇచ్చే అడ్వాన్సులపై అధిక వడ్డీలు వేసి భూములు స్వాధీనం చేసుకునే వరకు దారుణమైన దోపిడీ కొనసాగుతోంది.''అలాగే, జిల్లా కలెక్టర్ నేతృత్వంలో రైతులు, కంపెనీలు, ఆర్గనైజర్లు మధ్య సమావేశం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిం చారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, నేతలు రంగస్వామి, వెంకట్రాములు, జమ్మన్న, మండలాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, బలరాం నాయుడు, నాయకులు నాగేష్ యాదవ్, వీరేష్, గ్రామాల నుండి వచ్చిన పలువురు రైతులు పాల్గొన్నారు.అడిషనల్ కలెక్టర్ రైతుల ఆవేదనను సానుకూలంగా స్వీకరించి, త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం

# క్షౌరవృత్తిపై నాయిబ్రాహ్మణులకు వృత్తిహక్కు చట్టం తేవాలి

- **సిద్దిపేటజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్**
- **ఇతర మతస్తులు చేసిన తుపాకుల దాందాను మా సెలూన్ల నిర్వాహులకు చెడ్డపేరును ఆపాదిస్తే అంగీకరించం**
- **ఇతర మతస్తుల సెలూన్ షాపులతో జాగ్రత్త : వారు దాయాది దేశాలైన రోహింగ్యాలై ఉండొచ్చు**

**హైదరాబాద్, మే 31 (అక్షర వేదం) :** హైదరాబాదులో ఇతర మతస్తులు సెలూన్ షాపులు పెట్టి మా కులస్థుల పొట్టలు కొట్టడమే కాకుండా సంఘ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి విద్రోహ చర్యలకు పాల్పడటానికి తుపాకుల వ్యాపారాలు చేస్తూ దొరికిన వార్త నిన్నటి అన్ని పత్రికలలో వచ్చిందని విదితమే. అయితే ఈ విషయమై సిద్దిపేటజిల్లా నాయిబ్రాహ్మణ సేవాసంఘం అధ్యక్షులు కొత్వాల్ యాదనరేందర్ స్పందిస్తూ అటూ ప్రభుత్వాన్ని, సమాజాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ ఇతర మతస్తుల సెలూన్ షాపులతో తస్మాత్ జాగ్రత్త అని వారి సెలూన్ షాపులకు ఎవరు ప్రోత్సహించొద్దని ముఖ్యంగా హిందువులు ఎవరు వెళ్ళవద్దు వారు సెలూన్ షాపుల ఏర్పాటులో ఉగ్రవాదం ముసుగు తొడుక్కొని ఉందని అసాంఘిక కార్యక్రమాలకు ఉగ్రవాద కార్యకలాపాలకు అడ్డాగా ఏర్పాటు చేస్తున్నారు. భారత దేశంలోని ప్రతి రాష్ట్రంలో ఇతర మతస్తులు విపరీతంగా సెలూన్ షాపులు ఆకర్షణీయంగా పెడుతున్నారంటే అడ్డదారుల్లో వారికి నిధులు అందుతున్నాయి. ఇలా ఇతర రాష్టల పేరు చెప్పుకుని వచ్చే వారు దాయాది దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి అక్రమంగా సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలై ఉండొచ్చు కావున వారి షాపులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిఘా పెట్టాలి, నిఘా పెంచాలి. క్షౌర సాంప్రదాయం అనేది సమాజానికి నిత్యావసరం ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సెలూనుకు వెళ్ళవలసినదే. ఇదే ఉగ్రవాదులకు ఆయుధం అవుతుంది. ఉగ్రవాదానికి అడ్డాగా నిలుస్తుంది. కాబట్టీ ఉగ్రవాద సెలూన్లను తరిమికొట్టవలసినదేఇలాంటి వారి షాపుల వలన తరతరాలుగా సాంప్రదాయ క్షౌరవృత్తిదారులు అయిన నాయిబ్రాహ్మణుల క్షౌరవృత్తి అంతరించిపోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయని యాదనరేందర్ వాపోయారు. నాయిబ్రాహ్మణ సోదరులకు సోదరులకు కూడా అందరికీ హెచరిక ఉత్తరప్రదేశ్, బీహార్, చత్తీస్ఘడ్, అస్సాం, రాజస్థాన్, మొదలగు రాష్ట్రాల నుంచి వచ్చి వారు మంగలి పని చేస్తామనే వ్యక్తులను షాపులో పనికి పెట్టుకోకూడదని ఆ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్వాల్ యాదనరేంద్ తెలిపారు. ఎందుకంటే వాళ్లు మీకు తెలియకుండా పర్సనల్గా గంజాయి తుపాకులు ఉగ్రవాద ద్రోహులకు అమ్ముతుంటారు. వారి కార్యకలాపాలు ఎప్పటినుంచి సాగుతున్నాయో కానీ నిన్న లోకానికీ తెలిసింది కాబట్టీ నాయిబ్రాహ్మణ కులస్థులందరు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఇలాంటి పరిణామాలను చూసైనా కళ్ళు తెరుచుకుని క్షౌరవృత్తిపై పూర్తిగా నాయిబ్రాహ్మణులకు మాత్రమే సర్వహక్కులు ఉండేవిధంగా వృత్తిహక్కు జీవో విడుదల చేయాలని యాదనరేందర్ డిమాండ్ చేసారు.అదీ కాక ఇతర రాష్ట్రాల వారు ఇతర కులాల వారు చేసిన ఇలాంటి పనివల్ల మొత్తం సెలూన్ల నిర్వాహులకు చెడ్డపేరును ఆపాదిస్తే అంగీకరించమని వెంటనే సెలూన్ల ముసుగులో అనే అపవాదును వెంటనే తొలగించాలని వారు అన్నారు. ఒకవేళ సాంప్రదాయమైన మా వృత్తికి పేటెంట్ హక్కు కల్పించకపోతే ఇదే అంశంపై రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న నాయిబ్రాహ్మణులం సంఘాలకు అతీతంగా సెలూన్లు బంద్ పెట్టి ఆందోళనలు చేయాల్సి వస్తుందని యాదనరేందర్ హెచ్చరించారు.



# ప్రజాస్వామ్య భావనలో అధికారులదే ప్రథమ పాత్ర

**• సరస్వతి పుష్కరాల సమయంలో అధికార యంత్రాంగ సర్వీస్ అమోహం**




**అక్షర వేదం/భూపాలపల్లి, మే 31 :** ప్రభుత్వం ఏదైనా ఆలోచన మాత్రమే చేస్తుందని ఆచరణలో పెట్టాల్సింది అధికారులేనని, మీలాంటి అధికారులు సమగ్ర కార్యాచరణతో నిర్విరామంగా కృషి చేయడం వల్ల సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని రాష్ మంత్రి దిద్దుళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన జరిగిన సరస్వతి పుష్కరాలు డే ఆఫ్ థాంక్స్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పుష్కరాలు ఘనంగా నిర్వహించాలన్న ముఖ్యమంత్రి అలోచన మేరకు జిల్లా యంత్రాంగం 12 రోజులు 24 గంటలు నిర్విరామంగా కష్ట పడ్డారని తెలిపారు. క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేస్తేనే అది అమలు అవుతుందని నిరూపించారని,రాబోయే గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని సరస్వతి పుష్కరాల' నిర్వహణను ప్రభుత్వం ఒక సవాలుగా తీసుకుని నిర్భహించినట్లు తెలిపారు. పుష్కరాలను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం 40 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. నిజానికి పుష్కరాల నిర్వహణ అంత తేలిక కాదని, ఏ చిన్న పొరపాటు జరిగినా, నిర్లక్ష్యంగా ఉన్నా జరిగే నష్టం అంతా ఇంతా కాదని పేర్కొన్నారు. శాసనమండలి ఎన్నికల కోడ్ అమల్లో ఉంది పనులు చేయడానికి ఆటంకం ఏర్పడింది, అయినా ఇంజినీరింగ్ అధికారులు పనులను.పూర్తి చేశారని అభినందించారు. సుమారు 30 లక్షల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శించుకున్నారంటే అందుకు కారణం మీరేనని, మీరు పడిన శ్రమ మీరు చూపిన చొరవ విజయానికి కారణం అయ్యాయన్నారు. శౌచాలయాలు, విద్య, యంత్రాంగం కృషి వల్లే తెలంగాణలో తొలిసారిగా కాశీ పండితుల చేతుల మీదుగా ప్రతి రోజు సాయంత్రం నిర్వహించిన "సరస్వతి నవరత్న మాలా హారతి" కార్యక్రమం మొత్తం పుష్కరాలకే ప్రధాన ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ పుష్కరాల ద్వారా ఆర్టీసీకి సుమారు 10 కోట్ల ఆదాయం వచ్చిందని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ అవకాశాన్ని వినియోగించుకొని లక్షలాది మంది సోదరీమణులు పుష్కరాలకు విచ్చేశారని అన్నారు. 12 రోజుల పాటు దాదాపు 9 వేల ట్రిప్పులు బస్సులు నడిచాయని తెలిపారు. కొందరు సరస్వతి పుష్కరాలు విజయవంతం కాకుండా చేయాలని కుట్రలు పన్నారని, చిన్న చిన్న అంశాలను భూతద్దంలో చూపించే ప్రయత్నం చేశారని, అయినా భక్తులు అవన్నీ ఏమి పట్టించుకోకుండా లక్షలలో పుష్కర స్నానాలు చేశారని అన్నారు. మీడియా మిత్రుల సహకారం గురించి ఈ రోజు ప్రత్యేకంగా చెప్పుకోవాలని, ఎప్పటి కప్పుడు పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని భక్తులకు తెలియజేసి విజయవంతంగా కావడంలో కీలక పాత్ర పోషించారని అభినందించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా మిత్రులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. మీ సహకారం ఎప్పటికీ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని మంత్రి తెలిపారు. స్వచ్ఛంద సంస్థల కృషి ప్రశంసనీయం. వారికి ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఇది మొదటి అడుగు మాత్రమేనని రానున్న గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా నిర్వహించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఈ విషయంలో అసలు రాజీ పడబోమని, ఈ పుష్కరాల్లోని లోటుపాట్లను గుర్తించి అవి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన గురుతర బాధ్యత మనపై ఉందని అన్నారు. ముఖ్యంగా యంత్రాంగం యొక్క పాత్ర చాలా కీలకమని ప్రభుత్వం మీ వెంట ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం తరపున అభినందించారు.కాళేశ్వరానికి వెళ్లే జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో కాళేశ్వరం, ఇతర ప్రాంతాల్లో కొత్త బస్సు డిపోల నిర్మాణానికి శ్రీకారం చుడతామని అన్నారు.ఓవైపు అభివృద్ధి... మరోవైపు సంక్షేమంలో తెలంగాణను దేశంలోనే తొలిస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే ఉచిత బస్సు, 200 లోపు యునిట్లు ఉచిత విద్యుత్, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి లాంటి అనేక ప్రతిష్ఠాత్మక పథకాలకు శ్రీకారం చుట్టామని, అయినా... కొందరు పనిగట్టుకొని మేం ఏమి చేయడం లేదంటూ మాపై దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ పుష్కరాల స్ఫూర్తితో అధికారులు మరింత జోష్ తో... టీం వర్క్ తో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఆలోచనలు, ప్రాధాన్యాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అభినందించారు. ప్రమాదంలో మరణించిన కొమరవెల్లి గ్రామస్థులకు లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అలాగే వడదెబ్బకు గురై మరణించిన పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావులి మాట్లాడుతూ జిల్లా యంత్రంగా ఆశాంతం కష్టపడి పనిచేసి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేసినట్లు తెలిపారు. సరస్వతి పుష్కరాలను బ్రహ్మాండంగా నిర్వహించిన యంత్రాంగం యొక్క కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి విజయానికి తోడ్పడ్డారని తెలిపారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో మంత్రి శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్ ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ పుష్కరాలు విజయవంతంగా కావడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. కొమరపల్లి గ్రామస్తులు ఇద్దరు వ్యక్తులు ప్రమాదంలో చనిపోయారని ప్రభుత్వం తరఫున పరిహారం అందజేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ యంత్రాంగమంతా ఒకతాటిపై నిలబడి అహర్నిశలు శ్రమించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు. సమగ్ర ప్రణాళికలతో కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలిపారు కాళేశ్వరం చిన్న గ్రామమైనప్పటికీ 30 లక్షలు కంటే ఎక్కువ మంది భక్తులు భక్తులు వచ్చిన ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. పుష్కరాలు ముందు పుష్కరాలు తర్వాత పారిశుధ్య కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమని ఆయన తెలిపారు. విద్యుత్ శాఖ ఎలాంటి అంతరాయం లేకుండా 24ఐ7 నిరంతరం విద్యుత్ అందించారని అభినందించారు. వర్షాలు వచ్చి రాత్రి సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడిన 30 నిమిషాల్లో విద్యుత్ సేవలు దేవాదాయ ధర్మదాయ శాఖ పనితీరును ఆయన అభినందించారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలు 12 రోజులు నిర్విరామ కృషిచేసినట్లు తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఆర్టీసీ వరంగల్ ఆర్ ఎం విజయభాను, ఆర్డిఓ రవి, ఎస్పి నరేష్ పాల్గొన్నారు

---

# ఘనంగా శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ భూమి పూజ

**అక్షర వేదం/మహా ముత్తారం, మే 31 :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం బోర్లగూడెంలో శ్రీ హేమ సాత్ మహారాజ్ ఆలయ ఆవరణలో శ్రీశ్రీ బూనీల సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణంకు ఘనంగా భూమి పూజ చేయటం జరిగింది. శ్రీ హేమ సార్ మహారాజ్ ఆలయ వంశంపారంపర్య పూజారులు శ్రీ రామ్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవ సాంప్రదాయ శాశ్వతంతో బ్రహ్మశ్రీ సముద్రం రామాచార్యులు, సముద్రాల రమేష్ ఆచార్యులు, సముద్రాల కరుణాకరాచార్యులు కాటూరి వంశీకృష్ణ చార్యుల కరకమలాలచే తండావాసులు గ్రామస్తుల సమక్షంలో ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ నిర్మాణము నకు స్టపతి శ్రీ శ్రీధర్ బాబు గారి స్వహస్తములచే పనులు ప్రారంభించడం జరిగింది. బోర్లగూడెం పరిసర గ్రామాల ప్రజలు సుదీర్ఘకాలంగా వేచి చూస్తున్న ఆలయ నిర్మాణం పనులు ప్రారంభం జరగడం ఈ ప్రాంత వాసుల్లో ఆనందం నెలకొంది. బోర్లగూడెం బాలాజీ తండాలోని పురుషులు మహిళలు అధిక



సంఖ్యలో మంగళ హారతులతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీ అజ్మీర పూల్ సింగ్ నాయక్, ఉపాధ్యక్షులు లావుడే రామ్ సింగ్ నాయక్, మాలోత్ నవ్రాం నాయక్. కోశాధికారి భూక్య రాంలాల్ నాయక్, బాలాజీ భజన మండలి అధ్యక్షుడు భూక్య బాలు నాయక్ , ప్రచార కార్యదర్శి లౌడియా రమేష్ నాయక్ అజ్మీర రాజు నాయక్ వాడియా సంతోష్ లావుడియా రవి లౌడియా వెంకట్రామ్మ, భూక్య దేవ్ సింగ్ హట్కర్ బౌసింగ్, భూక్య సారయ్య నాయక్ అట్కర్ రఘునాయక్. భూక్య పెద్ద రామ్ సింగ్ నాయక్, అజ్మీరా ధరమ్ సింగ్ నాయక్, గ్రామస్తులు సూరెడ్డి నరసింహారెడ్డి, టాగూర్, అందె భాస్కరాచారి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

---



## శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య సేవలు

**అక్షర వేదం/ముత్తారం, మే, 31 :** శనివారం రోజున పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలోని దర్యాపూర్ గ్రామంలో సన్ రైస్ హాస్పిటల్, కరీంనగర్ డా. కొండపాక కిరణ్ కార్డియాలజీ , జె సురేష్ ఎండీ ఫిజీషియన్, ప్రవీణ్ సింగ్ అనస్థీషియా, వారి సహకారంతో గుండె సంబంధం ఈ సీ జీ బి పి మధుమేహ పరీక్షలు బ్లడ్ షుగర్ , వెయిట్ ( బరువు ) పటేల్ ఐ కేర్ మంథని అఫ్తాల్మిక్ ఆఫీసర్ బుద్ధార్తి సతీష్ కుమార్ సౌజన్యంతో ఉచిత కంటి కీ టార్చ్ లైట్ ఎగ్జామినేషన్, ఆటో రిఫ్రాక్టమీటర్, ఆర్కలైట్, అధునాతన పరికరాలతో పరీక్షలు నిర్వహించడం జరిగింది. కంటి సమస్యలతో బాధపడుతున్న వారిని ఉచిత కంటి ఆపరేషన్ చేయడం జరుగుతుంది అని చైర్మన్ తెలిపారు. మా గ్రామలో ఉచిత వైద్య సేవలు అందించాడని అభినందించారు. గ్రామస్తులు మరియు వైద్య బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తారు. ఇందులో ఆసుపత్రి డా. సాయి కిరణ్ నర్సింగ్ ఆఫీసర్స్, వైద్య పరీక్షలు చేశారు అవసరమైన వారికి డాక్టర్ సాయి కిరణ్ సలహా మేరకు మందులు ఇవ్వడం జరిగింది. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ఈ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం కోరారు. సన్ రైస్ సూపర్ స్పెషాలిటీ, హాస్పిటల్ అన్ని రకాల అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉన్నయాని ఇన్సూరెన్స్ అన్ని డిపార్ట్మెంట్లో వైద్య సదుపాయాలు. శిబిరంలో క్యాంపు మేనేజర్ రాజేందర్, క్యాంపు కో ఆర్డినేటర్ సతీష్, మార్కెటింగ్ అసిస్టెంట్ మేనేజర్ తిరుపతి మరియు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి సప్పరి సదానందం, రాపల్లి రాజయ్య గారు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులు పంపిణీ

**- ఎమ్మెల్యే డా"మురళీ నాయక్**

**అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా 31:** మహబూ బాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అన్ని మండలల (మహబూబాబాద్, నెల్లికుదురు,ఇనగుర్తి, కేసముద్రం,గూడూరు) 194 లబ్ధిదారులకు సుమారు 1.కోటి 95 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు ఎమ్మెల్యే డాఎఎమురళీ నాయక్ పంపిణీ చేశారు.

---

# సింగరేణి మిగులు విద్యుత్ ఓపెన్ మార్కెట్‌లో విక్రయం..

**- అమ్మకాల ప్రక్రియను ప్రారంభించిన సీఎండీ ఎన్ బలరామ్**

**అక్షరవేదం/గోదావరిఖని: మే 31:** సింగరేణి సంస్థ మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద నిర్మించిన 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి జరిగే విద్యుత్తులో రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయగా మిగిలిన విద్యుత్తును ఓపెన్ మార్కెట్లో అమ్ముకునే ప్రక్రియను కొత్తగూడెం ప్రధాన కార్యాలయం నుండి శనివారం సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఏటా 1200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తుండగా దీనిలో ఎక్కువ భాగం రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ఇంకా మిగిలిన విద్యుత్తును దేశవ్యాప్తంగా ఇంధన అవసరం ఉన్న రాష్ట్రాలకు, సంస్థలకు బహిరంగ విపణిలో విక్రయించటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఇంధనశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనుమతి ఇచ్చారని, ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ ద్వారా అమ్మకాలు జరపనున్నామని సింగరేణి సీఎండీ ఎన్ బలరామ్ వెల్లడించారు. దీని వల్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అవుతున్న మొత్తం విద్యుత్ ద్వారా దేశ ఇంధన అవసరాలను తీర్చడమే కాకుండా విద్యుత్తు అమ్మకాలు జరిగి సంస్థకు కూడా లాభం చేకూరుతుందని, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ పెరుగుతుందని




ఆయన పేర్కొన్నారు. ఇండియన్ ఎనర్జీ ఎక్స్చేంజ్ కింద తమ మిగులు విద్యుత్తును అమ్ముకోవడానికి అంగీకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, ఈడీ కోల్ మూమెంట్ ఎస్ డీ ఎం సుభాని, ఈడీ ఎస్టీపీపీ చిరంజీవులు, జీఎం సీపీపీ మనోహర్, జీఎం మార్కెటింగ్ ఎన్.వి రాజశేఖర్ రావు కార్పోరేట్ జీఎంలు, అన్ని ఏరియాల జీఎంలు పాల్గొన్నారు.

# ముంబయి విజయంలో బుమ్రా కీలక పాత్ర



2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ క్వాలిఫయర్– 2కు అర్హత సాధించింది. ముల్లాన్‌పూర్ వేదికగా శుక్రవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్?లో ముంబయి 20 పరుగుల తేడాతో నెగ్గింది. నాకౌట్ మ్యాచ్‌లో ముంబయి విజయంలో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక పాత్ర పోషించాడు. కీలక సమయంలో యంగ్ బ్యాటర్ వాషింగ్టన్ సుందర్‌ను పెవిలియన్ పంపి మ్యాచ్?ను మలుపు తిప్పాడు. దీనిపై సౌతాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ స్పందిస్తూ, బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు.'ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ బుమ్రాకు కరెక్ట్? టైమ్?కు బంతినిచ్చాడు. తన బౌలింగ్?లో సాయి సుదర్శన్ బాగా ఆడడం వల్ల, బుమ్రాను కాస్త ఆలస్యంగా దింపాడు. అయితే 14వ ఓవర్ వేయడానికి బుమ్రా రాగానే, అతడి బౌలింగ్ కోటా పూర్తయ్యే వరకు మ్యాచ్ ముగియనట్లే అని నేను నా కుమారుడితో చెప్పాను. తను ఎందుకు అత్యుత్తమ బౌలరో ఈ మ్యాచ్?తో మరోసారి నిరూపించుకున్నాడు. ఇక సూపర్ ఫామ్?లో ఉన్న సాయి సుదర్శన్ కొద్ది సేపటికే ఔటవ్వడం మ్యాచ్?లో మరో టర్నింగ్ పాయింట్. నిజానికి ఈ మ్యాచ్?లో గుజరాత్?కు ఏదీ కలిసిరాలేదు' అని డివిలియర్స్? ఓ లైవ్ స్ట్రీమింగ్? ప్లాట్?ఫామ్?తో పేర్కొన్నాడు.కాగా, ఈ మ్యాచ్?లో 14వ ఓవర్ వేయడానికి బుమ్రాకు పాండ్య బంతినిచ్చాడు. ఆ ఓవర్?లోనే మ్యాచ్ మలుపు తిరిగింది.? నాలుగో బంతికి సూపర్ యార్కర్?తో వాషింగ్టన్ సుందర్?ను క్లీన్ బౌల్డ్ చేసి, ముంబయి శిబిరంలో జోష్ నింపాడు. అంతేకాకుండా ఆ ఓవర్?లో కేవలం నాలుగు పరుగులే ఇచ్చి ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాడు. ఇక కీలకమైన 18వ ఓవర్?లో 9 పరుగులు మాత్రమే ఇచ్చి గుజరాత్?ను మరిన్ని కష్టాల్లోకి నెట్టాడు. ఓవరాల్?గా బుమ్రా ఈ మ్యాచ్?లో 4 ఓవర్లకు 6.8 ఎకనమీతో 27 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు.తాజా విజయంలో ముంబయి క్వాలిఫయర్?– 2కు దూసుకెళ్లింది. జూన్ 1న అహ్మదాబాద్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా పంజాబ్?తో ఈ మ్యాచ్ జరగనుంది. ఇందులో నెగ్గిన జట్టు ఫైనల్?లో ఆర్సీబీతో టైటిల్ ఫైట్?కు అర్హత సాధిస్తుంది.

# కొన్ని తప్పిదాలే మా కొంప ముంచాయి

**ఓటమిపై గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్**



ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా జరిగింది. ఈ నాకౌట్ మ్యాచ్‌లో 5 సార్లు ఛాంపియన్ ముంబై ఇండియన్స్ మాజీ ఛాంపియన్ గుజరాత్‌ను 20 పరుగుల తేడాతో ఓడించింది. రెండో కప్ కొట్టాలన్న గుజరాత్ ఆశలకు ముంబై గండి కొట్టింది. దాదాపు 16 ఓవర్ల వరకు రేసులో ఉన్న గుజరాత్ టైటాన్స్ చివర్లో గాడి తప్పింది. జట్టు ఓటమిపై గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మ్యాచ్ అనంతరం పలు విషయాలు చెప్పాడు. జీటీ ఓటమికి కారణాలపై మాట్లాడుతూ, 3 క్యాచ్‌లు వదిలేయడం వల్ల బౌలర్లకు ఫీల్డింగ్ నుండి ఎలాంటి హెల్ప్ లభించలేదు. దాంతో బౌలర్ల మనోస్థైర్యం దెబ్బతింది. వారు కట్టుదిట్టంగా బంతులేసినా, లైఫ్ దొరికిన బ్యాటర్లు ఈజీగా పరుగులు రాబట్టడం మాకు మైనస్ అయిందని గిల్ తెలిపాడు. గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓటమిపై స్పందించాడు. ఎలిమినేటర్ మ్యాచ్ అద్భుతంగా జరిగింది. మేం మంచి క్రికెట్ ఆడాము. నేటి మ్యాచ్‌లో చివరి 3-4 ఓవర్లు మాకు కలిసిరాలేదు. అయినప్పటికీ ఇది అద్భుతమైన మ్యాచ్. ఆరంభం నుంచి బాగానే ఆడి పరుగులు రాబట్టాం. కానీ ఫీల్డింగ్ లో 3 క్యాచ్‌లు వదిలేయడం బౌలర్ల లయను దెబ్బతీసింది. దాంతో ముంబై బ్యాటర్లను జీటీ బౌలర్లు నియంత్రించలేకపోయారు. ఛేజింగ్ చేయడానికి క్రీజులోకి దిగినప్పుడు స్వేచ్ఛగా, ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆడాలనుకున్నాం. అదే మా ముందున్న ఏకైక విషయం. సాయి సుదర్శన్, వాషింగ్టన్ సుందర్‌కు ఇదే చెప్పాం. ఆ ఇద్దరు ఆటగాళ్లు కూడా మ్యాచ్ గెలవడమే మా లక్ష్యం అన్నట్లు ఆడారు. సుందర్ విలువైన పరుగులు చేశాడు. సాయి సుదర్శన్ ఔట్ కావడం మ్యాచ్ ను మలుపుతిప్పింది. ఆ తరువాత వేగంగా పరుగులు చేయకపోవడంతో లక్ష్యానికి దూరమయ్యాం. సాయి సుదర్శన్ ఈ సీజన్‌లో గుజరాత్‌కు అద్భుతంగా ఆడి విజయాలు అందించాడు. ఈ పిచ్‌లో 210 పరుగుల టార్గెట్ వరకు ఛేజ్ చేయవచ్చు. కానీ ఫీల్డింగ్ లో చేసిన పొరపాట్లే మ్యాచ్ ను దూరం చేశాయని' గిల్ అన్నాడు.గుజరాత్‌పై నెగ్గిన ముంబై ఇండియన్స్ క్వాలిఫైయర్-2కు ఎంటరైంది. ఈ మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా నేతృత్వంలోని ముంబై ఇండియన్స్, క్వాలిఫయర్ 1లో ఓటమి చెందిన పంజాబ్ కింగ్స్‌తో తలపడనుంది. ముంబై, పంజాబ్ మధ్య జరిగే మ్యాచ్‌లో నెగ్గే జట్టు జూన్ 3న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. పంజాబ్ లోని ముల్లన్ పూర్ లో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ఓపెనర్ రోహిత్ శర్మ సూపర్ ఫిఫ్టీ (50 బంతుల్లో 81, 9 ఫోర్లు, 4 సిక్సర్లు), టాప్ స్కోరర్ గా నిలిచాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ, సాయి కిశోర్ చెరో 2 వికెట్లు తీశారు. ఛేజింగ్ లో ఓవర్లన్నీ ఆడిన గుజరాత్ 6 వికెట్లకు 208 పరుగులకే పరిమితమై 20 పరుగుల తేడాతో ఓడిపోయింది. జీటీ ఓపెనర్ సాయి సుదర్శన్ భారీ అర్ధ సెంచరీ (49 బంతుల్లో 80, 10 ఫోర్లు, 1 సిక్సర్లు)తో మంచి ఇన్నింగ్స్ ఆడాడు. వాషింగ్టన్ సుందర్ సైతం (24 బంతుల్లో 48 పరుగులు) జట్టును గెలిపించేందుకు విఫల ప్రయత్నం చేశారు. ముంబై బౌలర్లలో ట్రెంట్ బౌల్ట్ కు 2 వికెట్లు దక్కాయి. గుజరాత్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఆదివారం జరిగే క్వాలిఫయర్ 2లో పంజాబ్ తో ముంబై తలపడుతుంది.



# సూర్యకుమార్ ఒంటి కాలుతో కూడా ఆడగలడు

**• సూర్యకుమార్ గాయం పై కోచ్ జయవర్ధనే**

ఐపీఎల్ 2025 ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబై ఇండియన్స్ ఉత్కంఠభరితంగా 20 పరుగుల తేడాతో విజయం సాధించిన నేపథ్యంలో, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ గాయం గురించిన ఊహాగానాలు జోరుగా చక్కర్లు కొడుతున్నాయి. అయితే, ఈ విషయంపై ముంబై ఇండియన్స్ హెడ్ కోచ్ మహేల జయవర్ధనే స్పష్టత ఇచ్చారు. మ్యాచ్ అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, జయవర్ధనే సూర్యకుమార్ ఫిట్‌నెస్ విషయంలో అభిమానులకు భరోసానిచ్చారు. "ఇవి చిన్న గాయాలే, కొంచెం బ్యాండేజ్ వేస్తాము, కొంచెం విశ్రాంతి తీసుకుంటాము. కానీ ఈ అబ్బాయిలు ఒక కాలుతో కూడా ఆడగలిగే వారే" అంటూ ఆయన హాస్యంగా సమాధానమిచ్చారు. ఈ వ్యాఖ్యలు సూర్యకుమార్ గాయం విషయంలో ఎలాంటి తీవ్రమైన ఆందోళనలు అవసరం లేదన్న సంకేతాన్ని స్పష్టంగా ఇచ్చాయి.జయవర్ధనే మాటల ప్రకారం, తీవ్రమైన ఐపీఎల్ షెడ్యూల్ కారణంగా చిన్నపాటి శారీరక ఇబ్బందులు సహజమేనని, కానీ వైద్య బృందం నుండి ఎటువంటి గంభీర గాయాల సమాచారం లేదని స్పష్టం చేశారు. ముంబై ఇండియన్స్ ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ చేస్తున్న నేపథ్యంలో, ప్రధాన ఆటగాళ్ల ఫిట్‌నెస్ కీలకం. ఈ నేపథ్యంలో సూర్యకుమార్ యాదవ్ పూర్తిగా ఫిట్‌గానే ఉన్నాడన్న సమాచారం ముంబై అభిమానులకు ఊరటనిచ్చింది. సూర్యకుమార్ యాదవ్ ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. ఎలిమినేటర్‌లో గుజరాత్‌పై 20 బంతుల్లో 33 పరుగులు చేశాడు. ఇందులో ఒక బౌండరీతో పాటు మూడు అద్భుతమైన సిక్సర్లు ఉన్నాయి. ఈ ఇన్నింగ్స్‌తో అతను ఈ సీజన్‌లో 25 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసినది 15వ సారి, ఇది %%20 చరిత్రలో ఒకే సీజన్‌లో అత్యధికం కావడం విశేషం. 15 మ్యాచ్‌ల్లో 167.83 స్ట్రైక్ రేట్, 67.30 సగటుతో 673 పరుగులు చేసి ముంబై జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ప్రస్తుతం %ఖ్రూా% 2025 పరుగు పట్టికలో అతను రెండో స్థానంలో ఉండగా, ప్రతిష్టాత్మక ఆరెంజ్ క్యాప్ కోసం పోటీ చేస్తున్నారు.ముంబై ఇండియన్స్ ఈ సీజన్‌ను అట్టడుగున ప్రారంభించినా, సూర్యకుమార్ వంటి ఆటగాళ్ల అద్భుత ప్రదర్శనతో జట్టు మళ్లీ పుంజుకుంది. 14 లీగ్ మ్యాచ్‌లలో 8 విజయాలతో ప్లేఆఫ్స్‌కు చేరడం ద్వారా ముంబై తమ మళ్లీ తేరుకునే శక్తిని నిరూపించింది. జట్టు విజయాల్లో సూర్యకుమార్ స్థిరత్వం, దూకుడు, ఫిట్‌నెస్ కీలకంగా నిలిచాయి. అతను ఆటలో కొనసాగుతున్న సమర్థతను పరిశీలించినప్పుడు, "ఒక కాలుతో కూడా ఆడతాడు" అనే కోచ్ వ్యాఖ్యా నిజమేనని అర్థమవుతోంది. రాబోయే క్వాలిఫయర్-2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడబోతున్న ముంబైకు సూర్యకుమార్ లాంటి ఆటగాడి ఫిట్‌నెస్ మరింత జోష్‌నిచ్చే అంశం.

# విరాట్ కోహ్లీ స్లెడ్జింగ్‌పై తీవ్ర దుమారం



**• ఓవరాక్షన్ గా ఫీలౌతున్న అభిమానులు**

ఎంతో కష్టపడి స్టార్ బ్యాటర్‌గా ఎదిగి భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న వ్యక్తి విరాట్ కోహ్లీ. ఆటపరంగా ఎలాంటి వంట పెట్టలేని క్రికెటర్ కోహ్లీ. కానీ ఆట కాకుండా మైదానంలో ఆడే సమయంలో సంబరాలు చేసుకోవడం ఒక్కోసారి శ్రుతిమించుతాయి. ఔటయిన ఆనందంలో.. గెలిచిన సంబరాల్లో కోహ్లీ ఒక్కోసారి చిత్ర విచిత్రంగా ప్రవర్తిస్తుంటాడు. అలాంటి ప్రవర్తనతోనే తాజాగా మరో వివాదంలో కోహ్లీ చిక్కుకున్నాడు. ఓ యువ ఆటగాడిని స్లెడ్జింగ్‌కు పాల్పడడం తీవ్ర దుమారం రేపుతోంది.ఐపీఎల్ 2025 తొలి క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తలపడ్డాయి. పంజాబ్ కింగ్స్‌ను పూర్తిగా చిత్తుచేసి మ్యాచ్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. 8 వికెట్ల తేడాతో విజయాన్ని సాధించి సగర్వంగా ఫైనల్‌లోకి దూసుకెళ్లింది. బౌలింగ్.. బ్యాటింగ్‌లో పూర్తిస్థాయిలో అదరగొట్టిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐపీఎల్ ట్రోఫీ అందుకునేందుకు అడుగుదూరంలో నిలిచింది. ఈ మ్యాచ్ గెలిచిన ఆనందంలో అందరూ ఉండగా విరాట్ కోహ్లీ మాత్రం వివాదంలో చిక్కుకున్నాడు.మొదటి ఇన్నింగ్స్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేసింది. బ్యాటింగ్‌లో ఘోరంగా విఫలమవుతున్న సమయంలో ఇంపాక్ట్ ప్లేయర్‌గా 8వ స్థానంలో ముషీర్ ఖాన్ వచ్చాడు. క్రీజులోకి బ్యాటింగ్ సిద్ధమవుతున్న సమయంలో వెనుకాల కోహ్లీ ఫీల్డింగ్ చేస్తున్నాడు. ఈ సమయంలో విరాట్ కోహ్లీ ముషీర్ ఖాన్‌ను ఉద్దేశించి హావభావాలతోపాటు అతడు కొన్ని కామెంట్లు చేశాడు. సర్ఫరాజ్ ఖన్ సోదరుడు ముషీర్ ఖాన్ బ్యాటింగ్‌కు దిగాడు.స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో ముషీర్ ఖాన్‌ను ఉద్దేశిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశాడు. 'యేతో పానీ పిలతా హై' అంటూ స్లెడ్జింగ్ చేశాడు. ఇతగాడు నీళ్లు అందిస్తాడని కామెంట్ చేయడం తీవ్ర దుమారం రేపుతోంది. అలా అంటూనే నీళ్లు తాగిస్తాడు అని హావభావాలతో వివరించాడు. చేతితో నీళ్లు తాగుతాడని వ్యక్తపర్చాడు. యువ ఆటగాడిని చులకన చేయడం లైవ్‌లో రికార్డు అయ్యింది. ఆ క్లిప్‌లు వైరల్‌గా మారాయి.ఒక సీనియర్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఇలా యువ ఆటగాడిని చులకన చేయడం తీవ్ర వివాదంగా మారింది. కష్టపడి కింద స్థాయి నుంచి వచ్చిన విరాట్ కోహ్లీ ఎంతో గొప్ప క్రికెటర్‌గా ఎదిగాడు. గొప్ప ఆటగాడిగా.. కెప్టెన్‌గా రాణించిన విరాట్ కోహ్లీ ఇలా చేయడం సరికాదని నెటిజన్లు చెబుతున్నారు. విరాట్ కోహ్లీ ఓవర్ యాక్షన్ తగ్గించుకోవాలని కామెంట్ చేస్తున్నారు. ఈ ఓవర్ యాక్షన్ కారణంగానే బెంగళూరు జట్టుకు ఇంకా ఐపీఎల్ ట్రోఫీ రాలేదని విమర్శలు చేస్తున్నారు.





# రోహిత్ శర్మ దెబ్బకు రషీద్ ఖాతాలో చెత్త రికార్డ్

2025 ఐపీఎల్ ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్‌పై ముంబయి ఇండియన్స్ సూపర్ విక్టరీ కొట్టింది. ఈ విజయంతో ముంబయి క్వాలిఫయర్– 2కు దూసుకెళ్లింది. స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ (81 పరుగులు: 9x4, 4x6) ఈ మ్యాచ్?లో సూపర్ ఇన్నింగ్స్?తో రఫ్ఫాడించాడు. గుజరాత్ బౌలర్లను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకొని బౌండరీలు బాదాడు. ఈ నేపథ్యంలో స్పిన్నర్ రషీద్ ఖాన్ ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డ్ మూట గట్టుకున్నాడు. అదేంటంటే?ఈ మ్యాచ్?లో రషీద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్?లో వికెట్ లేకుండా 7.80 ఎకనమీతో 31 పరుగులు ఇచ్చుకున్నాడు. ఇందులో 9, 15వ ఓవర్లలో రషీద్ బౌలింగ్?లో రోహిత్ శర్మ రెండు చక్కటి సిక్స్?లు బాదాడు. 9వ ఓవర్లో స్వీప్ షాట్?తో బంతిని స్టాండ్స్?లోకి పంపిన రోహిత్, 15వ ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా సిక్సర్ బాదాడు. దీంతో ఈ మ్యాచ్?లో రషీద్ రెండు సిక్స్?లు సమర్పించుకున్నాడు.ఈ క్రమంలోనే ఐపీఎల్?లో సింగిల్ సీజన్?లో అత్యధిత సిక్స్?లు ఇచ్చిన బౌలర్?గా రషీద్ చెత్త రికార్డ్ మూటగట్టుకున్నాడు. ఇదివరకు ఈ రికార్డ్ పేసర్ మహ్మద్ సిరాజ్?పై ఉండేది. 2022 ఎడిషన్?లో సిరాజ్ 31 సిక్స్?లు ఇచ్చాడు. తాజా సీజన్?లో రషీద్ 33 సిక్స్?లతో సిరాజ్?ను అధిగమించాడు. దీంతో ఐపీఎల్?లో ఒక సీజన్‌లో అత్యధిక సిక్స్‌లు సమర్పించిన బౌలర్?గా రషీద్ నిలిచాడు.

# ఐపీఎల్ కప్‌పై చర్చోపచర్చలు

ఐపీఎల్ ఫైనల్ కు చాన్నాళ్ల తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చేరింది. ఎప్పుడూ లేని విధంగా ఈ జట్టు కప్పు గెలవాలా లేదా అన్నదానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. సోషల్ మీడియాలో భిన్నమైన మీమ్స్ వస్తున్నాయి. ఐపీఎల్ ప్రారంభమైన తర్వాత రాయల్ చాలెంజర్స్ బెంగళూరు చాలా సార్లు బ్యాడ్ లక్ పరిస్థితిని ఎదుర్కొంది. బెంగళూరు మొదటి నుంచి ఫేవరేట్ టీమే కానీ లక్ కలసి రాలేదు. కోహ్లీ లాంటి వజ్రం ఆ టీములో ఉన్నా .. స్టార్ ఆటగాళ్లు ఉన్నా.. ఎప్పటికప్పుడు ఆశలు రేపడం.. తర్వాత ఓడిపోవడం కామన్ అయిపోయింది. చివరిగా 9 ఏళ్ల కిందట ఫైనల్ చేరారు. ఇప్పుడు మరోసారి అలాంటి అవకాశం ఉంది. క్వాలిఫయర్ లో ఏకపక్షంగా గెలిచి ఫైనల్ చేరుకున్నారు. ఇంకొక్క అడుగు వేస్తే టైటిల్ అందుకుంటారు. ఇప్పుడు ఐపీఎల్ ఫ్యాన్స్ మొత్తం రాయల్ చాలెంజర్స్ బెంగళూరే కప్ అందుకోవాలని అనుకుంటున్నారు. కనీసం కోహ్లీ కోసమైనా కప్ ఆ జట్టు గెలవాలని సగటు క్రికెట్ ప్రేమికుడు కోరుకుంటున్నాడు.

# పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ మేలు



- గద్దర్ అవార్డులు ఇవ్వడం శుభసూచకం
- నంది అవార్డులను కూడా ఏపి పునరుద్ధరించాలి
- నటుడు, నిర్మాత ఆర్ . నారాయణమూర్తి

ఆర్.నారాయణ మూర్తి సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ కల్యాణ్ సినిమా హరిహర వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేయాలని చూశారంటూ మంత్రి కందుల దుర్గేశ్ చేసిన వ్యాఖ్యలు తప్పు అన్నారు. శనివారం ఆయన ప్రెస్ మీట్ నిర్వహించారు. 'పవన్ కల్యాణ్ మీద ఎవరు కుట్ర చేస్తారు. వీరమల్లును ఆపడానికే థియేటర్లు బంద్ చేస్తున్నారనేది అబద్ధం. పవన్ కల్యాణ్ ఆఫీసు నుంచి అలాంటి ప్రకటన వస్తుందని అనుకోలేదు. అది కరెక్ట్ కాదు. పర్సెంటేజీల మీద సినిమాలు రిలీజ్ చేస్తేనే ఇండస్ట్రీకి మేలు జరుగుతుంది. అప్పుడు నిర్మాతలకు కూడా మంచి జరుగుతుంది. దాని కోసం థియేటర్ల బంద్ అంశం వచ్చింది. అంతే గానీ పవన్ కల్యాణ్ మీద కుట్రతో కాదు. పవన్ కల్యాణ్ ఇండస్ట్రీ సమస్యలపై మాట్లాడేందుకు అందరినీ పిలిస్తే ఆయనకు మరింత గౌరవం పెరిగేది. ఇప్పుడు సింగిల్ థియేటర్ల మనుగడ కష్టం అయిపోయింది. నేను కూడా పర్సెంటేజీ విధానమే కోరుకుంటా. చాలా మందికి ఇదే విషయం చెప్పాను. పర్సెంటేజీపై ఇప్పుడు ఓ సమాధానం దొరకుతున్న -టైమ్ లో.. వీరమల్లు సినిమాకు లింక్ పెట్టడం సమంజసం కాదు. అలా చేస్తే సమస్యలు పక్కదారి పడుతాయి. సింగిల్ స్క్రీన్ల విషయంలో అందరం ఆలోచించాలి. అవి లేకపోతే సినిమాకు మనుగడ లేదు. ప్రేక్షకులు థియేటర్లకు వచ్చేలా చర్యలుండాలి. పర్సెంటేజీని బతికించి ఇండస్ట్రీని బతికించాలి. ఎన్టీఆర్ తర్వాత సినిమా ఇండస్ట్రీ నుంచి వెళ్లి సక్సెస్ అయింది పవన్ కల్యాణ్ మాత్రమే. అతనికి చంద్రబాబు నాయుడు డిప్యూటీ- సీఎం పదవి ఇవ్వడం చాలా సంతోషకరం. ఆయన పర్సెంటేజీ విధానాన్ని అమలు చేసేలా కృషి చేయాలని నేను కోరుకుంటున్నాను. ఇన్నేళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నంది అవార్డులను గద్దర్ అవార్డుల పేరు మీద ఇవ్వడం సంతోషం. అందుకే రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు. ఏపీ ప్రభుత్వం కూడా నంది అవార్డులు ఇవ్వాలి. ప్రస్తుతం సినిమా ఖర్చులు కూడా భారీగా పెరుగుతున్నాయి. ప్రేక్షకులకు చవకగా దొరికే సినిమా ఇప్పుడు ఖరీదు అయిపోయి ంది. దాని వల్ల కూడా ప్రేక్షకులు థియేటర్లకు రావట్లేదు. ఈ ఖర్చులను మనమే తగ్గించాలి. అందుకు అందరం చర్యలు తీసుకోవాలి. పర్సెంటేజీ విధానం తీసుకురావడం వల్ల నిర్మాత, థియేటర్లకు లాభమే. కానీ ప్రేక్షకులను దూరం చేసుకోవడాన్ని కంట్రోల్ చేయాలని నారాయణ మూర్తి అన్నారు.



# శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అంటూ వార్తలు


- ఫోటోలను చూసి కామెంట్స్

అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. పెళ్లి సందడి చిత్రంతో తెలుగు ప్రేక్షకులని పలకరించిన ఈ ముద్దుగుమ్మ ఆ తర్వాత స్టార్ హీరోలతో పలు సినిమాలు చేసి మెప్పించింది. అయితే కొంత కాలంగా శ్రీలీలకి పెద్ద హిట్ అనేది లేదు. టాలీవుడ్‌లో అవకాశాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో బాలీవుడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటుంది. కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఒక సినిమా చేస్తున్నట్టు- సమాచారం. మరోవైపు ఆయనతో కలిసి ముంబై రోడ్లపై చక్కర్లు కొడుతున్న నేపథ్యంలో వీరిద్దరి మధ్య ప్రేమ నడుస్తుందనే ప్రచారం ఉంది. ఓ ఫ్యామిలీ ఫంక్షన్లో అయితే శ్రీలీల అండ్ ఫ్యామిలీ.. కార్తీక్ ఆర్యన్ ఫ్యామిలీతో కలిసి సందడి చేయడం కూడా అనేక అనుమానాలు కలిగించింది. ఇక తాజాగా శ్రీలీలకి సంబంధించిన కొన్ని పిక్స్ ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. ఇందులో తన చెంపల మీద పసుపు పూసి కొందరు ఆశీర్వదిస్తున్నట్లు- కనిపిస్తుంది. ఈరోజు నాకు బిగ్ డే అంటూనే పూర్తి వివరాలు కమింగ్ సూన్ అంటూ హింట్ ఇవ్వడంతో శ్రీలీల ఎంగేజ్‌మెంట్ అయిందంటూ కొందరు చెప్పుకొస్తున్నారు. అయితే ఇది వాణిజ్య ప్రకటనకి సంబంధించినది అయి ఉండొచ్చు, లేదంటే శ్రీలీల ఇంట జరిగిన ఏదైన వేడుకకి సంబంధించిన పిక్స్ అయి ఉండొచ్చు అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. శ్రీలీల ఇంట ఏ వేడుక చేసిన చాలా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వచ్చే నెలలో ఆమె పుట్టిన రోజు ఉండడంతో ఇలా సంప్రదాయబద్ధంగా జరిపి ఉంటారని ముచ్చటించుకుంటున్నారు.

# నేనూ కాస్టింగ్ కౌచింగ్‌కు గురయ్యా

**- రానానాయుడు నటి సుర్వీన్ చావ్లా కామెంట్స్**

ఈ నడుమ చాలా మంది నటీమణులు కాస్టింగ్ కౌచ్ గురించి ఆరోపణలు చేస్తున్న సంగతి తెలిసిందే కదా. ఇప్పుడు తాజాగా మరో నటి ఇలాంటి షాకింగ్ కామెంట్లే చేసింది. దగ్గుబాటి రానా, వెంకటేశ్ నటించిన రానా నాయుడు సిరీస్ అప్పట్లో ఎంత సంచలనం రేపిందో మనకు తెలిసిందే. ఈ సిరీస్ లో నటించిన సుర్వీన్ చావ్లా తాను కూడా లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్టు- తెలిపింది. తాను ఎన్నో సినిమాల్లో నటించానని.. కానీ కొందరు మాత్రం తనను ఇబ్బంది పెట్టడానికి -ట్రై చేశారంటూ తెలిపింది. నేను అప్పట్లో ఓ సినిమా మీటింగ్ కోసం ఓ డైరెక్టర్ క్యాబిన్ కు వెళ్లాను. మీటింగ్ అయిపోయాక తిరిగి వస్తుండగా ఆ డైరెక్టర్ నన్ను లాగి ముద్దు పెట్టబోయాడు. నేను అతన్ని పక్కకు నెట్టేసి అరిచి అక్కడి నుంచి తప్పించుకుని వెళ్లిపోయాను. ఓ సౌత్ సినిమా డైరెక్టర్ కూడా తనకు కమింట్ కోసం అతని ఫ్రెండ్ తో నన్ను అడిగించాడు.ఇలాంటి చాలా సార్లు జరిగాయి. ఒప్పుకోకపోతే నాకు అవకాశాలు కూడా ఇవ్వలేదు. అయినా సరే నేను వారి బెదిరింపులకు లొంగలేదు. అప్పట్లో బాడీ షేమింగ్ కూడా చేశారు. అయినా సరే నేను భయపడలేదు. ఇప్పటికీ నాకు ఇలాంటివి ఎదురవుతుంటాయి. నేను నా ట్యాలెంట్ ను నమ్ముకుని ఇక్కడి దాకా వచ్చాను. అదే నన్ను ముందుకు తీసుకెళ్తోంది' అంటూ తెలిపింది ఈ బ్యూటీ.



# రీ రిలీజ్‌లోనూ ఖలేజా చూపిన మూవీ

- తొలిరోజు ఐదుకోట్ల ఆదాయం రాక



మహేశ్ బాబు రీ రిలీజ్ ట్రెండ్ లో కూడా రికార్డులు సృష్టిస్తున్నారు. ఆయన నటించిన ఖలేజా మూవీ మే 30న రీ రిఈజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా గ్రాస్ తో వసూళ్లు సాధించింది. రీ రిలీజ్ లో రూ.5 కోట్లకు మించి వసూళ్లు చేసిన నాలుగో సినిమాగా నిలిచింది. గబ్బర్ సింగ్, మురారి, బిజినెస్ సినిమాలు ఇప్పటికే ఓపెనింగ్ రోజు రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించాయి. ఇప్పుడు ఆ లిస్టులో ఖలేజా సినిమా కూడా చేరిపోయింది. అయితే గబ్బర్ సింగ్ సినిమానే డే1 కలెక్షన్లలో టాప్ లో కొనసాగుతోంది. ఆ తర్వాత మూడు సినిమాలు మహేశ్ వే కావడం విశేషం. ఖలేజా సినిమా త్రివిక్రమ్ డైరెక్షన్ లో వచ్చింది. ఓ ఊరి సమస్యను తీర్చేందుకు మహేశ్ ఎలా వెళ్లాడు.. ఏం చేశాడు అనేది నమ్మకాలకు లింక్ పెడుతూ త్రివిక్రమ్ ఈ సినిమాను తెరకెక్కించారు. ఇందులో అనుష్క శెట్టి హీరోయిన్ గా చేసింది. ఈ సినిమాకు కల్ట్ ఫ్యాన్ బేస్ ఉంది. అప్పట్లో కలెక్షన్ల పరంగా అనుకున్నంత సాధించలేకపోయినా.. ఇప్పుడు మాత్రం మంచి కలెక్షన్లు వసూలు చేసింది.

# దండోరాతో నటిగా గాయని అదితి భావరాజు ఎంట్రీ

'దండోరా' చిత్రంతో ప్రముఖ టాలీవుడ్ గాయని అదితి భావరాజు నటిగా ఎంట్రీ ఇవ్వడోతుంది. 'కలర్‌ఫోటో'తో ప్రశంసలు పొంది, ఆ తర్వాత 'బెదురులంక 2012' వంటి సూపర్ హిట్ చిత్రాన్ని నిర్మించిన డైనమిక్ ప్రొడ్యూసర్ రవీంద్ర బెనర్జీ ముప్పనేని తమ లౌక్య ఎంటర్-టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న తాజా చిత్రం 'దండోరా'. ఈ చిత్రానికి మురళీకాంత్ దర్శకత్వం వహిస్తున్నారు. గ్రామీణ తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కుతున్న 'దండోరా'లో బలమైన ప్రేమ కథాంశంతో పాటు- సమాజంలో కొనసాగుతున్న కఠినమైన వాస్తవాలు, సామాజిక దుష్ప్రవర్తనలను ఆవిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ చిత్రంలో శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ సినిమాలో సింగర్ అదితి భావరాజు నటిగా వెండితెరపై ఎంట్రీ- ఇవ్వబోతుంది. ఎన్నో చార్ట్‌బస్టర్ పాటలు ఆలపించిన ఈ గాయని.. దండోరా చిత్రంలో కీలక పాత్రలో నటించబోతుంది. ఈ చిత్రం ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో పలు కీలక షెడ్యూల్స్ పూర్తి అయ్యాయి. ఇటీ-వల విడుదలైన ఈ సినిమా ఫస్ట్ బీట్ టీ-జర్‌కు అద్భుతమైన స్పందన లభించడంతో, సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. రాబోయే రోజుల్లో సినిమా నుంచి మరిన్ని ఆసక్తికరమైన విశేషాలను తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాకు మార్క్ కె.రాబిన్ సంగీతం అందిస్తున్నారు. వెంకట్ ఆర్.శాఖమూరి సినిమాటోగ్రాఫర్‌గా, సృజన అడుసుమిల్లి ఎడిటర్‌గా, క్రాంతి ప్రియం ఆర్ట్ డైరెక్టర్‌గా, రేఖా బొగ్గారపు కాస్ట్యూమ్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు. ఎడ్వర్డ్ స్టీవెన్‌సన్ పెరెజ్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కొందారు వెంకటేష్ లైన్ ప్రొడ్యూసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. బియాండ్ మీడియా నుంచి నాయుడు సురేంద్ర కుమార్, ఫణి కందుకూరి మీడియా మేనేజ్‌మెంట్, పీఆర్ వర్క్‌ను పర్యవేక్షిస్తుండగా, టికెట్ ఫ్యాక్టరీ మార్కెటింగ్ వ్యవహారాలను చూసుకుంటు-ంది.

# ఆ కోరిక అలాగే మిగిలిపోయింది: మోహన్‌బాబు



మంచు విష్ణు ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కన్నప్ప'. మంచు మోహన్ బాబు సమర్పణలో ఈ మూవీ పాన్ ఇండియా సినిమాగా రూపొందించారు. అన్ని చిత్ర పరిశ్రమల నుంచి అగ్ర నటులు ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, శివరాజ్ కుమార్ తదితరులు ఈ మూవీలో నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ త్వరలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మోహన్ బాబు మాట్లాడుతూ.. కన్నడలో సినిమా చేయాలని ఎప్పటి నుంచో కోరిక ఉందని.. కానీ ఆ కోరిక అలాగే మిగిలిపోయిందన్నారు. రాజ్‌కుమార్, అంబరీష్‌లతో సినిమా చేయాలని ఉండేదని.. కానీ కుదరలేదని చెప్పారు. శివరాజ్‌కుమార్ తన చిత్రంలో అవకాశం ఇవ్వాలని కోరుతున్నానని మోహన్‌బాబు అన్నారు. కాగా, మేకర్స్ ఓ వైపు ప్రమోషన్స్ చేస్తుండగా.. మరోవైపు, ఆ సినిమాకరు సంబంధించిన హార్డ్ డ్రైవ్ మిస్సైనట్లు వార్తలు వస్తున్న సంగతి తెలిసిందే.

# 'పోలీస్ కంప్లెయింట్' ఫస్ట్ లుక్



నటి వరలక్ష్మి శరత్ కుమార్ తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో ఆమె నటించడం విశేషం. ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేశామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని నిర్మాతలు సింగపూర్ బాలకృష్ణ , మల్లెల ప్రభాకర్ తెలిపారు.